నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ఎంఎస్ స్పిరిట్ కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలి

యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి
సమస్య పరిష్కారం అయ్యేవరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-జోగిపేట : పుల్కల్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో గల ఎంఎస్ స్పిరిట్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని గత రెండు రోజుల నుంచి సమ్మె చేస్తున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఆయన సమ్మె శిబిరం వద్దకు వెళ్లి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పరిశ్రమ ప్రారంభమై ఎనిమిది సంవత్సరాలైనా కాంటాక్ట్ కార్మికులకు బోనస్ రేపు, మాపు అంటూ కాలం గడుపుతుంది తప్ప ఇవ్వడం లేదన్నారు. వెంటనే బోనస్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని లేనిచో సమస్య పరిష్కారం అయ్యేదాకా ఐక్యంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, కార్మికులు పెంటయ్య, నాగరాజ్, భూమయ్య, సావిత్రి, నాగరాణి, లక్ష్మి, సంతోష, గంగమ్మ, చంద్రమ్మ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల... వెతలు తీరేదెన్నడు



- ఏండ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ లేదు
- పెరగని వేతనాలు...బండెడు కష్టం
- ఆరోగ్య, ఉద్యోగ భద్రత కరువు...పీఎఫ్, ఈఎస్ఐ అరకొరే
- మున్సిపల్ కార్మికుల పట్ల సర్కార్ నిర్లక్షం
- నేడు ఛలో హైదరాబాద్ ధర్నా
- కార్మికుల సమస్యలు విస్మరిస్తే తగిన గుణపాఠం:సీఐటీయూ

> బండెడు చాకిరి చేయిస్తూ కనీస వేతనాలివ్వని సర్కార్ తీరుకు నిరసనగా కార్మికులు ఛలో హైదరాబాద్‌కు సిద్ధమయ్యారు. ఎన్నో ఏండ్లు కాయకష్టం చేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకోవట్లేదు. దుమ్ము, ధూళిలో రాత్రింబవళ్లు పట్టణ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య, ఉద్యోగ భద్రతలేదు. సమ్మెలు, పోరాటాలు చేసినప్పుడు ఏవో హామీలివ్వడం తప్ప వాటిని పరిష్కరించడంలో పాలకులు నిర్లక్షంగానే వ్యవహరిస్తున్నారు. వేతనాల పెంపు, ఆరోగ్య రక్షణ, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలే కాదు కనీసం బట్టలు, సబ్బులు, నూనెలు, టవల్స్ వంటివి కూడా అందని ద్రాక్షలా మారాయి. తమ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ పిలుపు మేరకు శుక్రవారం కార్మికులు ఛలో హైదరాబాద్‌కు తరలిపోనున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలన్నాయి. సంగారెడ్డి జిల్లాలో తెల్లాపూర్, అమీన్‌పూర్, బొల్లారం, సదాశివపేట, సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీలున్నాయి. మెదక్ జిల్లాలో రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్, మెదక్, సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల, సిద్దిపేట మున్సిపాలిటీలున్నాయి. 40 లక్షలకు పైగా జనాభా కల్గిన పట్టణాల్లో నిత్యం పారిశుద్ధ్యం పనులు చేస్తున్న వేలాది మంది మున్సిపల్ కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. మున్సిపాలిటీ పట్టణాల్లో విస్తరిస్తున్న కాలనీలు, అపార్ట్‌మెంట్స్, వాణిజ్య సముదాయాల విస్తరణ జరుగుతోంది. నిత్యం పట్టణాల్లోకి ఉపాధి, వాణిజ్య, ఉపాధి కోసం వలససొచ్చే వాళ్లు అధికమవుతున్నారు. దీంతో మున్సిపాలిటీ పట్టణాల్లో జనాభా పెరుగుతున్నా అవసరాలకు తగినంతగా పారిశుధ్య విభాగం, మంచినీటి సరఫరా, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య మాత్రం పెరట్లేదు. పైగా వివిధ కారణాల రిత్య మరణించే వాళ్లు, వయసు రిత్య రిటైర్డ్ అవుతున్న వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఉన్న కొద్ది మంది కార్మికులపైనే పని భారం మోపుతూ మెడమీద కత్తిపెట్టిన చందంగా కమిషనర్లు, ఇతర అధికారులు కార్మికుల చేత పనిచేయిస్తున్నారు.

కార్మికుల శ్రమ వల్లే పట్టణాల పరిశుభ్రత

17 మున్సిపాలిటీ పట్టణాల్లోని కాలనీలు, వార్డులు ఎంతో పరిశుభ్రంగా ఉండడానికి కార్మికుల శ్రమే ఫలితమే అనడంలో అతిశయోక్తిలేదు. ప్రతి రోజూ పొద్దున్నే ఎవరూ లేవకముందే కార్మికులు రోడ్లెక్కి చెత్త ఊడ్చడం, చెదారం ఎత్తేయడం, డ్రెయినేజీలు, మురికి కాల్వలు శుభ్రం చేయడం, శలేభరాలను ఎత్తేయడం, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఇతర చెత్తను తీసుకెళ్లడం వంటి పనుల్లో నిమగ్నమవుతారు. కార్మికులంతా రోజూ ఒక నిర్ణీత సమయానికి పని ప్రదేశానికి వచ్చి హాజరు వేయాలి. సైటకొల్లి పారిశుధ్య పనులు చేయాలి. రోడ్లు, పార్కులు, వాణిజ్య సముదాయాలు, ఖాళీ స్థలాల్లో పెరిగిన చెట్లు, పేరుకుపోయిన చెదారం, ఇళ్ల నుంచి తెచ్చేసిన చెత్తను చేతుల్తో ఎత్తేస్తుంటారు. కార్మికులు ఎత్తిన చెత్తను ట్రాక్టర్లు, ట్రాలీల్లో ఎత్తుకెళ్లి డంపింగ్ యార్డులో పోస్తుంటారు. మరికొందరు కాలనీలు, వార్డుల్లోని నివాస, వాణిజ్య గృహాలకు నీటిని సరఫరా చేస్తారు. ఇంకొందరు వీధిలైట్లు, ఇతర పనులు చేస్తుంటారు. ముఖ్యంగా వర్షాలు పడిన సమయంలో వరదనీరు, చెత్త చేరి మ్యాన్‌హోల్స్ మూసుకుపోయినా డ్రెయినేజీ జామ్ అయినా కార్మికులు ముక్కుమూసుని శుభ్రం చేస్తారు. అనేక సార్లు విషవాయువులు, వరద ప్రమాదానికి గురైన వాళ్లున్నారు.

వేతనాలు, ఆరోగ్య, ఉద్యోగ భద్రత కరువు

మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాల్లేవు. కొద్దిపాటి జీతాలతోనే పని చేయిస్తున్నారు. అవి కూడా క్రమంగా అందుతున్న పరిస్థితి లేదు. రూ.15 నుంచి రూ.18 వేలు కూడా అందట్లేదు. కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని కార్మికులు పోరాడుతున్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నా రెగ్యులరైజ్‌కు నోచలేదు. చెత్తాచెదారం, మురికి, దుమ్ములో పనిచేస్తున్న కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారు. ఏలాంటి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ లేకపోవడంతో ఆసుపత్రి పాలైతే అప్పుల పాలవుతున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కూడా చాలా మందికి లేదు. ఉన్నా రెగ్యులర్‌గా చెల్లింపులు చేయట్లేదు. పనిచేసేందుకు యూనిఫామ్స్, టవల్స్, సబ్బులు, నూనె, బూట్లు, మాస్కులు ఇవ్వాల్సి ఉన్నా అవి ఎక్కడా ఇవ్వట్లేదు.

చలో హైదరాబాద్‌కు తరలి రండి

ఎం.యాదగిరి, మహిపాల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, అవుట్‌సోర్సింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందర్నీ రెగ్యులర్ చేయాలి. కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలి. ఆరోగ్య ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి. అధికారుల వేధింపులు ఆపాలి. కరువు భత్యం ఉద్యోగులతో సమానంగా చెల్లించాలి. పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వేలాదిగా కార్మికులు తరలిరావాలి.

విగ్రహాలు దొంగిలించిన నిందితులు పట్టివేత

గుడి తాళాలు పగులగొట్టి విగ్రహాల అపహరణ
నిందితుల వద్ద నుంచి విగ్రహాలు రికవరీ
రెండు మోటార్ సైకిల్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం
గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గుడి తాళాలు పగులగొట్టి హుండీలో డబ్బులు, గుడిలో బంగారు, వెండి ఆభరణాలను దొంగలించిన నిందితులను గజ్వేల్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.అనంతరం గజ్వేల్ ఏసీపీ ఆఫీస్‌లో గజ్వేల్, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ముష్కం పెంటగౌడ్ సదుల్లా మంగోల్ గ్రామ శివారులో ఎల్లమ్మ గుడిలో ప్రతి రోజు పూజలు చేస్తాడు. ఈ నెల 9న ఉదయం 7 గంటలకు ఎల్లమ్మ గుడికి పూజ చేయడానికి వెళ్ళడు. రాత్రి సమయంలో ఎల్లమ్మ గుడిలోకి వెళ్లి గుడి గేట్, తాళం పగుల గొట్టి ఉండటం గమనించాడు. లోపలి వెళ్లి చూసే సరికి హుండీ తాళం పగుల గొట్టి అందులో గల డబ్బులను, అమ్మవారి బంగారు ముక్కుపుడక, అమ్మవారి వెండి నుదుట బొట్టు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకునిపోయరని స్థానికులకు చెప్పాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, పిటిషన్ ఇవ్వడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా గురువారం ఉదయం మంగోల్ ఎక్స్ రోడ్ (రాజీవ్ రహదారి పై) వద్ద కుకునూర్ పల్లి పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో ఇద్దరు నిందితులు మోటార్ సైకిల్ పై, మరో వ్యక్తి మరో మోటార్ సైకిల్ అనుమానంగా వెళుతూ పట్టుబడ్డారు. ఇద్దరని అదుపులోకి తీసుకుని విచారించగా కలిసి దొంగిలించిన బంగారు ముక్కుపుడక, అమ్మవారి వెండి నుదుట బొట్టు, దేవతల రాతి విగ్రహాలను, మైక్ సెట్ ని దొంగిలించామని చెప్పారు. వాటిని అమ్ముకుందామని సిద్దిపేటకు వెళుతున్నట్లు ఒప్పేసుకున్నారు. ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకొని ఎక్కడెక్కడ ఏ దొంగతనాలు చేసినారని విచారించమని ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. నిందితులు పేర్లు పర్వతం నర్సింలు, మోతే పర్శరములు. మళ్లీ వీరిద్దరు కలిసి దాదాపు 10 రోజులకు నిందితులు ఇద్దరు గజ్వేల్ నుంచి బయలుదేరి ఆరేపల్లి గ్రామా శివరులో పెద్దమ్మ గుడి చోరి కి పాల్పడ్డారు. గుడి తాళం పగులగొట్టి లోపలి వెళ్లి హుండీ పగుల గొట్టి అందులో డబ్బులు లేక పోవడం తో అక్కడ దేవతల రాతి విగ్రహాలను రెండిటిని దొంగిలించుకొని పారిపోయారని చెప్పారు. అనంతరం రాయపోల్ నుంచి వెంకటరావుపేట , తొగుట మీదుగా దుద్దేడ టోల్ గేటు నుంచి రాజీవ్ రహదారి మీదుగా రవీంద్రనగర్ చేరుకున్నారు. గ్రామంలో హనుమాన్ గుడి వద్దకు వచ్చి చుట్టు ప్రక్కల ఎవరు లేనిది చూసి చోరీకి పాల్పడ్డారు. అందులో హుండీ ఆదాయం రూ. 10 వేలు డబ్బులను దొంగిలించుకొని వెళ్లారు. మొత్తం 6 దొంగతనాలు, పై నిందితులను చాకచక్యంగా పట్టుకుని 6 కేసులను ఛేధించుటలో గజ్వేల్ ఏసీపీ పర్యవేక్షణలో కేసు ఛేదించినందుకు సీపీ అనురాధ అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి పోలిసులు తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిలో ప్రభుత్వ భూమి ఆక్రమణ





నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం గోవర్ధనగిరి గ్రామ పరిధిలోని లింగారెడ్డి పల్లిలో సర్వే నెంబర్ 945, 947, 948లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని గ్రామస్తులు గురువారం మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని దాదాపు 14 ఎకరాలకు పైన ప్రభుత్వ భూమి ఉందని, కొన్ని ఏళ్ల నుంచి అట్టి భూమిని రైతులు పండించిన పంటను అరబోసుకోవడానికి ఉపయోగిస్తున్నామని అన్నారు. కానీ గత కొంత కాలం క్రితం కొంతమంది రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకొని అట్టి ప్రభుత్వ భూమిని చదును చేసి కబ్జా చేశారని ఆరోపించారు. మరికొందరు ఇండ్ల నిర్మాణం కూడా చేపట్టి వడ్ల కొనుగోలు కేంద్రానికి ఎలాంటి వాహనాలు కూడా రాకుండా గోడ కట్టారని, మరి కొంతమంది భూమిని పట్టా చేసుకొని పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనిపై గ్రామస్తులమంతా ఏకమై ఆ భూమిని సర్వే చేయవలసిందిగా గ్రామపంచాయతీ తీర్మానం చేశామని తెలియజేశారు. తీర్మానం కాఫీని ఎమ్మార్వో కార్యాలయంలో అందించామని అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

సెంట్రల్ జైలును అకస్మాత్తుగా తనికి చేసిన జిల్లా జడ్జీ



నవతెలంగాణ-కంది

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించరు.సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్స్లు, గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు బెరక్స్లు క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కి తెలియజేసారు. ఖైదీలతో వారికీ సమయానికి బేయిల్, ములాఖత్ అందుతున్నాయా కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కృషి

- చిత్తశుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వం
- ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు
- అత్యవసర వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలకం
- మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ





నవ తెలంగాణ-హత్నూర

నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలు అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో రూ:1.56 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ సి సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నర్సాపూర్, దౌల్తాబాద్ ప్రాంతంలో నర్సాపూర్-సంగారెడ్డి రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరగడం వల్ల ప్రజలకు అత్యవసర వైద్యం అందించడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి సత్వర వైద్యం అందించడానికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో ఏ లోటు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. "ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు" అంటూ, ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్య విద్య, పర్యావరణం, సామాజిక ఆరోగ్యం వంటి అంశాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ఆరోగ్యం కాపాడుతామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దౌల్తాబాద్ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఅధికారి గాయత్రీ, ఆర్ డి ఓ రాజు, తహసీల్దార్ ఫరీనా షేక్, డాక్టర్ దివ్య జ్యోతి , ప్రజాప్రతినిధులు మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సుజాత సత్యం, హకీమ్ మండల అధ్యక్షులు కృష్ణ, దౌల్తాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, వీరేశం గౌడ్, నర్సింహారెడ్డి, రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్



- కీలక సూత్రదారి, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్
- బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టివేత.
- ఒకరు అరెస్టు మరో ముగ్గురు పరారు
- 50 కిలోల ఎండు గంజాయి, 2 కార్లు, బైక్ స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన డియస్పి రవీందర్ రెడ్డి

నవ తెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుకున్నారు. అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్... కీలక సూత్రదారి, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ను అరెస్ట్ చేసినట్లు పటాన్‌చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో సీఐలు స్వామి గౌడ్, ప్రవీణ్ రెడ్డిలతో కలిసి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. బుధవారం కర్ణాటక రాష్ట్రం బాల్కికి చెందిన మల్లేష్ జాదవ్ (23) తో పాటు మరో ముగ్గురు ఒరిస్సా మల్కాన్ గిరి నుంచి మహారాష్ట్ర వైపు బ్రీజా కారులో ఎండు గంజాయి తరలిస్తుండగా మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో మండలంలోని కర్దనూర్ గ్రామ శివారులోని ఓఆర్ఆర్ రోడ్డు అండర్ బ్రిడ్జ్ వద్ద బీడీఎల్ భానూర్ సీఐ స్వామి గౌడ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పాటి గ్రామం వైపు నుంచి అనుమానస్పదంగా వస్తున్న ఒక మారుతి బ్రీజ కారు నెంబర్. ఎం.హెచ్.46 బిఎ 1706 గల దానిని ఆపి తనిఖీ చేశారు. కారు డిక్కీలో గోదుమ రంగు టేపు వేసిన 25 ప్యాకెట్స్ కనిపించగా, అట్టి ప్యాకెట్స్ ను డ్రైవర్ చేత ఓపెన్ చేయించి చూడగా ప్యాకెట్స్‌లో ఘాటైన వాసనతో ఆకు పచ్చ రంగులో ఉన్న 50 కిలోల ఎండు గంజాయి పట్టుబడిందని డీఎస్పీ తెలిపారు. నిందితుడు మల్లేష్ జాదవ్‌ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా మరో ముగ్గురు ఉన్నట్లు చెప్పగా వారిని వెంబడించే లోపే ముగ్గురు దాదా పాటిల్, ప్రవీణ్, బీదన్‌లు పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న 50 కిలోల గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో రూ.12.50 లక్షలు ఉంటుందని డీఎస్పీ వెల్లడించారు. నిందితుడైన మల్లేష్ జాదవ్ ఇంతకుముందు సంగారెడ్డి జిల్లాలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. నిందితుడు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లర్... కీలక సూత్రదారి, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ దెలిపారు. బీడీఎల్ సిఐ స్వామి గౌడ్‌తో పాటు సిబ్బందిని ఈ సందర్భంగా డి.ఎస్.పి అభినందించారు.

ప్రమాదాలను ముందుగానే గుర్తించి,నియంత్రించాలి

ఆస్ట్రేలియాలోని మోట్ మెక్-డొనాల్డ్ డైరెక్టర్ డాక్టర్ రోషన్ నాయర్





నవతెలంగాణ-పటాన్‌చెరు

భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలను ముందుగానే గుర్తించి, వాటిని నియంత్రించేలా డిజైన్లను రూపొందించాలని భావి ఇంజనీర్లకు ఆస్ట్రేలియాలోని మోట్ మెక్-డొనాల్డ్ టన్నెల్స్, రవాణా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ రోషన్ నాయర్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో 'సొరంగం-భద్రత, రూపకల్పన, సుస్థిరత, స్థిరత్వం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇన్-స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) గీతం విద్యార్థి విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులకు డిజైన్లను రూపొందించే సమయంలో ఎదురైన సవాళ్లను, వాటిని అధిగమించేందుకు అమలు చేసిన వినూత్న పరిష్కారాలను వివరించారు. ఇంజనీరింగ్‌లో సుస్థిరత ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పునర్వినియోగపరచదగిన, బహుళ ప్రయోజనాల కోసం అనుకూలించే డిజైన్ల ఆవశ్యకతను చాటి చెప్పారు. భూమి గట్టిదనం కోసం చేసే పరిశోధనలో వేసే బోర్-హెూల్స్-ను, భవిష్యత్తులో నీటిని వెలికితీసేలా.. రెండింటికీ పనికొచ్చేలా ఉపయోగించడం, దీర్ఘకాలిక ప్రాజెక్టు మన్నికకు మద్దతు ఇచ్చేలా, బహుళ ప్రయోజనంగా రూపకల్పన చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇంజనీరింగ్ డిజిటలైజేషన్, కృత్రిమ మేధల గురించి డాక్టర్ నాయర్ మాట్లాడుతూ, డిజిటలైజేషన్ అనేది పరస్పర ప్రయోజనంతో కూడిన పరిష్కారాలను సూచిస్తుందని, ఇవి ఇంజనీర్లు వినూత్నమైన, పద్ధతులను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు. 2050 నాటికి సున్నా కార్బన్ ఉద్గారాల లక్ష్యాన్ని సాధించాలన్న భారతదేశం ప్రయత్నానికి యువ ఇంజర్లు తగిన సాంకేతిక పరిష్కారాలను రూపొందించాలని ప్రోత్సహించారు. ఇంజనీరింగ్ ప్రాజెక్టులలో లోపాలను తొలగించడానికి నాణ్యత నియంత్రణ, సమగ్ర సమీక్షల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కృత్రిమ మేధ శక్తివంతంగా ఉన్నప్పటికీ, ఇప్పటికీ మానవ పర్యవేక్షణ అవసరమని, పరిష్కారాలను అందించడంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారని డాక్టర్ నాయర్ చెప్పారు. విద్యార్థులు గొప్ప కలలు కనాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అంకితభావంతో పనిచేస్తే ఇంజనీరింగ్ రంగంలో తమ ఆశయాలను సాధించగలరని వారికి భరోసా ఇచ్చారు. తొలుత, గీతంలోని పలు ప్రయోగశాలలు- జీ-ఎలక్ట్రా, ఏరోమోడలింగ్, సాంకేతిక అన్వేషణ, ఉత్పత్తి ఇంజనీరింగ్ (టీఈపీ) ల్యాబ్‌లను డాక్టర్ నాయర్ సందర్శించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య డాక్టర్ నాయర్‌ను సత్కరించగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వందన సమర్పణ చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

విద్యార్థుల జీవితాలతో చెలగటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ-సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు కాలేజీలు నడపలేమని బంద్ నిర్వహించిన దీక్షలు దీక్షలు చేపట్టారని తెలిపారు. ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలను బంద్ పెట్టడం వల్ల విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,దుర్గరెడ్డి ,కుమార్, అభిషేక్, సాయి , రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నూజీవీడు పుష్కల్‌తో దిగుబడి పుష్కలం

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

నూజీవీడు సీడ్స్ వారి పుష్కల్-9153తో వరిలో పుష్కలమైన దిగుబడి సాధించొచ్చని ఆ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, రంజిత్ రెడ్డి తెలిపారు. సిద్దిపేటఅర్బన్ మండలంలోని తడ్కపల్లి గ్రామంలో ఓ రైతు సాగు చేసిన పుష్కల్- 9153 దొడ్డు రకం వరిసాగును సుమారు 150 మంది రైతులతో కలిసి వారు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూజీవీడు సీడ్స్ గత 50 ఏండ్లకు పైగా రైతులకు నాణ్యమైన, ఆధునిక పద్ధతుల్లో వంగడాలను అందిస్తున్నదన్నారు. తద్వార ఖర్చులు తగ్గి.. దిగుబడులు పెరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా వచ్చిన పుష్కల్-9153 రకం మంచి ఫలితాలను ఇస్తున్నదన్నారు. అగ్గి తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఈ రకం వానాకాలం, రబీ రెండు పంటలకు అనువైనదిగా చెప్పుకొచ్చారు. రైతులు ఇలాంటి విత్తనాలతో పంట సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల



నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి



నవ తెలంగాణ-హత్నూర

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ ఏడాది పదవ తరగతి ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటి నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులను ప్రతిభా ఆధారంగా గ్రూపులుగా విభజించి వారి సామర్థ్యాలను పెంపొందించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పర్వీన్ షేక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంతరావు పేట్, తుర్కపల్లి గ్రామాలలో గురువారం ఐకెపి కేంద్రాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని, రైతులకు అన్ని విధాలుగా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు, కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, అశోక్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, ఈశ్వరప్ప, నారాయణ మాజీ ఎంపిటిసి, సంఘమేశ్వర్, శివరాజ్, రామాగౌడ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

శాంతి భద్రతలే...ప్రథమ కర్తవ్యం...

- అసాంఘిక శక్తుల ఆటలు సాగనివ్వం
- ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు
- సీఐ చంద్రయ్య



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు నిరంతరం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొండాపూర్ సీఐ చంద్రయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. పోలీసు స్టేషన్లలో వచ్చిన ఫిర్యాదులకు వెంటనే పరిష్కార మార్గాలు చూపిస్తామన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, ఆత్మహత్యలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ప్రజలు నిజం చెప్పి పోలీసులతో న్యాయం పొందాలన్నారు. పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. పరిసర ప్రాంతాల్లో అనుమానం వచ్చిన వస్తు వులపై, వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

మట్కా పేకాటపై ఉక్కుపాదం:

మట్కా, పేకాటపై ఉక్కుపాదం మోపుతామన్నారు. మట్కా, పేకాటలతో ప్రజలు తమ జీవితాలను బలి చేసుకోవద్దన్నారు. మట్కా నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రత పరీరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో కంపెనీలు ఉండడంతో భారీ సంఖ్యలో ఇతర జిల్లాల నుంచి,రాష్ట్రాల నుంచి ప్రజలు బతుకు దెరువు కోసం కొండాపూర్‌కు వస్తున్నారని తెలిపారు. కావున శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రజలు సమస్యలు తెలుపేందకు డయల్ 100ను ఉపయోగించుకోవాలన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



నవతెలంగాణ-సంగారెడ్డి

క్యాన్సర్‌ను నిర్మూలించుటలో ప్రాథమిక స్థాయి నుంచే గుర్తించి శాశ్వతంగా నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ రాములు గౌడ్, ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ కె రత్న ప్రసాద్‌లు అన్నారు. లయన్స్ జిల్లా కార్యదర్శి యం.రమాదేవి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కాన్సర్ వారోత్సవాలలో భాగంగా తార ప్రభుత్వ కళాశాలలో లాడే మల్లేశం దంపతుల సౌజన్యంతో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి లయన్ పి. రాములుగౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ కె రత్న ప్రసాద్‌లు కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి క్లబ్ అధ్యక్షులు జార్జ్ మ్యాత్యూ, కార్యదర్శి, కళాశాల లియో కో ఆర్డినేటర్ లయన్ ఎన్. రామప్ప, కోశాధికారి క్రిష్ణ, జోన్ చైర్మన్ లయన్ ఎం. వెంకటేశం, లయన్ సభ్యులు టి. అల్లంరెడ్డి, పి. రాంగోపాల్, జి. మాణికరావు, పి. శ్రీనివాసగౌడ్, పి. రామకృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, భరతయ్య,లయన్ జి. వెంకన్న, రామచంద్రంలు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు



నవతెలంగాణ-రామచంద్రాపురం:

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామ శివారు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 434 లో గత కొన్ని రోజులుగా రాత్రి వేళలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. ఈ తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్ రాథోడ్‌ల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న జెసిబి, టిప్పర్లను స్వాధీనపరచుకొని బీడీఎల్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసారు.

రైళ్లను మెరుగు పర్చాలి

- రవీందర్ రెడ్డి, వెలిమల కౌన్సిలర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

లక్షల మంది నివాసం ఉంటున్న తెల్లాపూర్ ప్రాంత వాసులకు రైల్వే మార్గం ఎంతో అవసరమని వెలిమెల కౌన్సిలర్ రవీందర్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌కు దారిని ఏర్పాటు చేయడమే కాకుండా ఈ ప్రాంతంలో రైల్వే మార్గాన్ని పునరుద్ధరించి ఎక్కువ సంఖ్యలో ఎంఎంటీఎస్, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు రైళ్లను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యం హైదరాబాద్ నగరానికి ఉద్యోగరీత్యా, వ్యాపార రీత్యా ప్రయాణం చేసే వారికి ఎంఎంటిఎస్ రైళ్ల పెంచడం ద్వారా ప్రయాణం చేసేందుకు సులభతరం అవుతుందన్నారు. తెల్లాపూర్ రైల్వే స్టేషన్‌కు బ్రిడ్జిని వెంటనే నిర్మించి స్టేషన్ చేరుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

వర్ధంతిలో పాల్గొన్న మొహమ్మద్ తన్వీర్



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని చిరగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి బాబాయి వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ బృందం ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, రాంజోల్ వైద్యనాథ్, కోహిర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు

గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

- రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ - ఝరాసంగం

ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో గల దత్తగిరి ఆశ్రమం ముందు వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం రాత్రి పోలీసులకు గంజాయి పట్టుబడింది. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్ ఐ నరేష్ వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు మండలం అవుట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బర్దిపూర్ గ్రామ శివారులోని దత్తగిరి ఆశ్రమం ముందు రోడ్డుపై ఒక ద్విచక్ర వాహనం బీదర్ నుండి బర్దిపూర్ వైపు నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసింది. ఈ ద్విచక్ర వాహనాన్ని సోదా చేయగా సీట్ కవర్లో 1295 గ్రాముల ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టుబడింది. సంగారెడ్డి క్లూస్ టీం, రెవెన్యూ అధికారులు దీనిని ఎండు గంజాయిగా నిర్ధారించారు. దీని విలువ సుమారు రూ.33 వేలుంటదన్నారు. అక్రమంగా తరలిస్తున్న మేతరి అనిల్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు..

ఎర్రరాయి గనులపై మెరుపు దాడులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

గణేష్‌పూర్‌లో ఎర్రరాయి గనులపై మైనింగ్ శాఖ అధికారులు దాడులు చేశారు. అనుమతి లేని గణేష్‌పూర్ గ్రామ శివారులో ఎర్రరాయి తవ్వకాలు చేస్తున్న గనులపై భూగర్భ జల మైనింగ్ ఏడి రఘురాం, రెవెన్యూ గిర్ధవర్ శ్యామ్ రావు, మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ సాయిరాం కలిసి దాడులు చేశారు. రెండు ఎర్రరాయి కోత యంత్రాలు పట్టుబడ్డాయి. హద్నూర్ పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేసినట్లు మండల గిర్దావర్ శ్యామ్ రావు తెలిపారు.

ఓపెన్ ఓయూలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య

- జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు



నవతెలంగాణ-జోగిపేట

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య లభిస్తుందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వై. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ జి. దయాకర్‌లు అన్నారు. గురువారం నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జోగిపేట స్టడీ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రెగ్యులర్ విద్యతో దీటుగా వివిధ రకాల కోర్సులతో ప్రామాణికమైన విద్యను అందిస్తుందన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో భాగంగా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, అక్టోబర్ 30వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2017 (సీబీసీఎస్) విధానంలో కోర్సులను నిర్వహిస్తుందని, గత 42 సంవత్సరాల నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. ఎడ్యుకేషన్ ఎట్ యువర్ డోర్ స్టెప్ అనే నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సేవలను అందిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతులు యూనివర్సిటీ ఆదేశానుసారం నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలకు కోఆర్డినేటర్ డాక్టర్ జి. పండరి మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనేది పేద విద్యార్థులకు, మహిళలకు ఒక వరం లాంటిదని, ఈ అవకాశాన్ని జోగిపేట పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు సహాయ సమాచారం కోసం 7382929780, 9494875790 లలో సంప్రదించాలన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తాం......



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన గుమ్మడిదల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు గురువారం రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొలను బాల్ రెడ్డితో పాటు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చారు ఈ సందర్భంగా మండల పరిధిలోని పలువురు నాయకులు మాట్లాడుతూ గుమ్మడిదల మండలంతో పాటు వివిధ మండలాలలో ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తూ ప్రజల్లో ఉంటామని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో నూతన కమిటీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరహరి, నాయకులు జి వెంకటేశం గౌడ్, మంద భాస్కర్, సంతోష్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, లక్ష్మణ్, పద్మా రెడ్డి సంజీవరెడ్డి, కిషన్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

డిడిఎస్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం

- డిడిఎస్ మహిళా సంఘాల నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా ఎంతోమంది అట్టడుగు వర్గాలకు చెందిన మహిళల సంక్షేమానికి కృషి చేసిన డిడిఎస్ సంస్థ గురించి నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమని డిడిఎస్ మహిళా సంఘాల నాయకులు అనసూయమ్మ, నాగమ్మ, ప్రొఫెసర్ బిపి సంజయ్‌లు అన్నారు. పస్తాపూర్ గ్రామంలోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా ఒక దిన పత్రికలో డిడియస్‌పైన పలు ఆరోపణలు చేస్తూ కథనాలు ప్రచురించారని, ఇది మంచి పరిణామం కాదన్నారు. డిడియస్ 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పని చేస్తూ, రాష్ట్ర, దేశ విదేశాలల్లో డిడియస్ చేస్తున్న పనులకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. డిడియస్ కొన్ని సంస్థల నిధుల ద్వారా పని చేస్తుందని, ముఖ్యంగా వ్యవసాయం గురించి, మహిళా సాధికరత కోసం చాలా ఏండ్లుగా పని చేస్తూ వుందన్నారు. సంస్థలో కొన్ని సంవత్సరాలు పనులు చేసి వివిధ రకాల అవినీతికి పాల్పడితే తొలగించామని, వారు ప్రస్తుతం సంస్థ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రికార్డులన్నింటిని డిడియస్‌కు సంబంధించిన వెబ్ సైట్‌లో పెట్టడం జరిగిందన్నారు. ప్రతిదీ పారదర్శకంగానే చేస్తున్నామన్నారు. డిడియస్‌కు ఉన్న భూముల వివరాలు అన్ని రెవెన్యూ రికార్డుల్లో ఉన్నాయన్నారు. గతంలో నిమ్జ్ కింద తీసుకున్న ఒక భూమికి డిడియస్‌కి నష్ట పరిహారం రావడం జరిగిందన్నారు. ఇప్పుడు కొత్తగా నిమ్జ్‌లోకి తీసుకుబోయే రెండు గ్రామాల భూములకు సంబంధించి నిమ్జ్ ఆఫీస్ వారు డిడియస్‌కి ఒక అంగీకారం అడిగినారు, అది డిడియస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రెండు గ్రామాల గురించి నిమ్జ్ వారి నుండి ఏలాంటి నిర్ణయం రాలేదన్నారు.

డిడియస్ బాల్వాడికి సంబంధించి 10 గ్రామాల్లో 43 ఎకరాల భూములు అలానే ఉన్నాయన్నారు. టిడిఎస్ మాజీ డైరెక్టర్ సతీష్ మరణాంతరం ఏలాంటి అమ్మకాలు చేయలేదన్నారు. ప్రస్తుత సంవత్సరం అనగా 2024-25కు 34 గ్రామాల్లో చిరుధాన్యాల వ్యవసాయం చేసే రైతులకు సహాయంగా రూ.85,40,000/-లు, 1220 మంది రైతులకు లాగోడికి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం చిరుధాన్యాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సహాయం చేస్తూ ఉన్నామన్నారు..

డిడియస్‌లో ఇంతకుముందు పని చేసిన సిబ్బంది ఎన్. జగన్నాథ్ రెడ్డి, వై. జయప్ప, వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన గోపాల్, ఇతరులు కలిసి డిడియస్ మీద కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తూ డిడియస్‌కు డోనార్ ఎజెన్సీల నుంచి నిధులు రాకుండా ఉత్తరాలు రాస్తున్నారన్నారు. మీడియా ద్వారా అవస్తవమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. డిడియస్‌ను మూసివేయాలనే కుట్రతో మాజీ సంఘం మెంబర్లను, మాజీ సిబ్బందిని వెంటపెట్టుకొని డిడియస్‌కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వీటిని డిడియస్ మహిళా సంఘం సభ్యులు తీవ్రంగా ఖడిరస్తున్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం సభ్యులు అనుసూయమ్మ, పస్తాపూర్, నాగమ్మ, పస్తాపూర్, లక్ష్మమ్మ హుమ్నాపూర్, సూర్యకళ మెటల్‌కుంట, స్వరూపమ్మ ఏడాకులపల్లి, మొగులమ్మ పోట్‌పల్లి, చంద్రమ్మ బిడకన్నె, సరెమ్మ మిరియంపూర్, పర్మన్‌గారి నర్సమ్మ మెట్లకుంట , డిడియస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న మున్సిపల్ కార్మికులు

- చాలీ చాలని వేతనాలతో మున్సిపల్ కార్మికుల బతుకులు
- కాంట్రాక్ట్ కార్మికలను పర్మనెంట్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, జీతాలు పెంచాలని, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ నెల 25న చలో హైదరాబాద్ సిడిఎంఎ ఆఫీస్ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ మున్సిపల్‌లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్నా, వీరి శ్రమను ప్రభుత్వం గుర్తించక పోగా, మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పిఆర్‌సిలో కనీస వేతనం రూ.26 వేలతో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే మునిసిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు డిఎ అమలు చేయడంతో పాటు కార్మికుల ఇతర సమస్యలను కూడా పరిష్కారం చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 25న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా హాజరు కావాలని కోరారు. దీంతో పాటు ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన అనుమతికోసం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యశోదమ్మ, సంజీవ్, మోహన్, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్న వారి శ్రమను ప్రభుత్వాలు గుర్తించట్లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. రెండో పీఆర్‌సీలో కనీస వేతన 26,000 రూపాయలతో పాటు కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి మునిసిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు డిఎ అమలు చేయాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా సానిటరీ ఇన్స్పెక్టర్‌గా కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల బీమా చూపించాలని అన్నారు. సీడీఎంఎ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, శీను, లక్ష్మణ్ యాదగిరి, నర్సింలు, రాజు, పాల్గొన్నారు.

ఐడిఎ బొల్లారం పోలీసు స్టేషన్ తనిఖీ

- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన
- సైబర్ నేరాల నివారణకు ప్రజలలో అవగాన కార్యక్రమాలు నిర్వహించాలి
- హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- ప్రజల, పరిశ్రమల భద్రతపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్.



నవతెలంగాణ- ఐడిఎబొల్లారం

తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌లలో వార్షిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా, ఐడిఎ బొల్లారం పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలను, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ అధిక పరిశ్రమలు ఉండటం వల్ల ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులు ఎక్కువగా ఉంటారని, సిటీ పరివాహక ప్రాంతం కావున ఎక్కువగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు బొల్లారం, అమీన్ పూర్ ప్రాంతాలలో ఉండటానికి ఇష్టపడతారన్నారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం చూపుతారని అన్నారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ, కేడీ, సస్పెక్ట్ లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. యన్.బి.డబ్ల్యు ఎగ్జిక్యూషన్ లో ఎలాంటి అలసత్వం చూపరాదని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఆల్ప్రాజోలం తయారి, నిషేధిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, అన్ని అపార్మెంట్లలో, పలు ప్రధాన కూడళ్లలో హై రెజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో అధిక సైబర్ నేరాలు బొల్లారం, అమీన్ పూర్ మరియు పటాన్ చెర్వు స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయని, కమ్యూనిటీ పోలిసింగ్, సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారుల మన్ననలు పొందుతారని, చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని, స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఫిట్ గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్చెర్వు డిఎస్పి రవీందర్ రెడ్డి, బొల్లారం యస్.హెచ్.ఒ గంగాధర్, ఇన్స్పెక్టర్స్, ఎస్ఐ రాములు, సిబ్బంది ఉన్నారు.

పామాయిల్ తోటను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని శంశోద్దిన్ పూర్ గ్రామంలో పామాయిల్ తోటను జిల్లా అదనపు కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ డ్రిప్స్, స్ప్రింక్లర్స్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధిక సంఖ్యలో పామాయిల్ పంటలను పండించి ఎక్కువ దిగుబడిని పొందాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సోమేశ్వర్, మౌనిక రైతులు టోపాల గోపాల్, టోపాల రాములు, రాచగోని నర్సింలు,పెద్దదొడ్డి ప్రభు, సిద్దు, కమ్మరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- 29వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో రూ.50 లక్షలతో సిసి డ్రైన్, సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు కౌన్సిలర్ చందర్ నాయక్ అన్నారు. గురువారం వార్డు పరిధిలో పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి. మల్లయ్య, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్, దుర్గేష్, పట్లోళ్ల ప్రవీన్, ఉలవల వెంకటేశం, వాసవీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ శేఖర్, ఫయాక్, రాజు సంఘం అధ్యక్షుడు దర్యాసింగ్, ఉపాధ్యక్షుడు హరిజిత్ సింగ్, వీఆర్వో సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పశువులకు గాలి కుంటు టీకాలు వేయించుకోవాలని న్యాల్‌కల్ మండల పశు వైద్యాధికారి గణేష్ పేర్కొన్నారు. నవంబర్ 15వ తేది వరకు పశువులకు టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మిర్జాపూర్ (బి), చాల్కి, న్యాల్‌కల్, పశు కేంద్రాల పరిధిలో మామిడిగి, మెటల్ కుంట, రేజింతల్, చీకుర్తి , తదితర గ్రామాల్లో బర్రెలు, ఆవులు, ఎద్దులకు టీకాలు వేశారు. ఇప్పటివరకు 1059 బర్రెలకు, 873 ఆవులు, ఎద్దులకు టీకాలు వేశామని చెప్పారు. వ్యాధుల నివారణ కొరకు పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాజీద్ అలి, పశు పోషకులు ఉన్నారు.

మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

రైల్వే కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే మజ్దూర్ యూనియన్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ రవీందర్ అన్నారు. గురువారం రైల్వే ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ ప్రాంతంలో పర్యటించారు. రైల్వే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, డిఏ, బోనస్ ఇప్పించిన చరిత్ర మజ్దూర్ యూనియన్ అని ఆయన అన్నారు. నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడే మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు కామ్రేడ్ రవీందర్ నాయకత్వంలో యూనియన్ లో చేరారు.

జహీరాబాద్-తిరుపతి సర్వీసు వేళల్లో మార్పులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ డిపో నుంచి వయా హైదరాబాద్, కర్నూల్ మీదుగా తిరుపతికి నడపబడుతున్న సూపర్ సూపర్ లగ్జరీ బస్సు వేళల్లో మార్పులు చేశామని డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ప్రస్తుతం సాయంత్రం 6:00 గంటలకు బయలుదేరి ఉదయం 08:00 గం లకు చేరుకుని, తిరిగి రాత్రి 08:50 గం.లకు తిరుపతి నుంచి బయలుదేరి ఉదయం 10:30 గం లకు జహీరాబాద్ చేరుకునే సర్వీసు ఇకపై ఈ నెల 26వ తేది నుంచి మధ్యాహ్నం 01:15 నిమిషాలకు జహీరాబాద్ నుంచి బయలుదేరి తిరుపతికి ఉదయం 03:30 నిమిషాలకు చేరుతుందన్నారు. మళ్లీ మరుసటి రోజు తిరుపతి నుంచి ఉదయం 09:00 గం.లకు బయలుదేరి జహీరాబాద్‌కు రాత్రి 10:45 ని లకు చేరుకుంటుందన్నారు. కావున తిరుపతికి వెళ్లే ప్రయాణికులు ఈ సమయ వేళల మార్పును గమనించాలని సూచించారు. జహీరాబాద్ బస్టాండ్‌లో గల రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్‌లో సంప్రదించి ముందస్తు టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు.


మాల మహానాడు బస్సు యాత్ర విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 26వ తేదిన చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు తలారి దేవరాజ్ కోరారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సంగారెడ్డి ఐబి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య గారి ఆధ్వర్యంలో చేపడుతున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించలేదని, వాటి మీద పొట్లాడకుండా వర్గీకరణ మీదనే దృష్టి పెట్టడం బిజెపికి అనుకూలంగా మందకృష్ణ మాదిగ వ్యవహరిస్తున్నారన్నారు.. రాజ్యాంగాన్ని నాలుగు మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, సామాజిక న్యాయం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని దానిని ఎండగట్టకుండా బిజెపికి వంత పాడుతున్నాడన్నారు.. సంగారెడ్డి జిల్లాలో ఉన్న మాల మహానాడు నాయకులు విద్యావంతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. నారాయణఖేడ్, నిజాంపేట్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 116 మందికి, సీఎం రిలీఫ్ ఫండ్ 37 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలు అని తెలిస్తే రెండుమూడేళ్ల వరకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేశారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, తాహెర్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, అశోక్ రెడ్డి ఫ్యాక్స్ చైర్మెన్, రాధ కిషన్ సెట్, లింగా రెడ్డి, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

• తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఐకేపీ పీఏసీఎస్, వ్యవసాయ శాఖల సిబ్బందితో ధాన్యం కొనుగోలు ఏర్పాటు గురించి, తహసీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే లింగారెడ్డిపేట్, దండుపల్లి, పోతారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయినందున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు.

పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలి

• మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్



పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాల యంలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇంద్ర మహిళా శక్తి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం గ్రూపులలో లోన్ తీసుకొని ఉపాధి మార్గాలు ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ ఇంద్ర, టీఎంసీ ఇన్చార్జి దేవ వన, మేనేజర్ అనిత, కౌన్సిలర్ లక్ష్మీ నాగేష్, కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఓటర్లు నమోదు చేసుకోవాలి

• ఒంటిమామిడి మాజీ డైరెక్టర్ మాలోతు మంగ్యా నాయక్

నవతెలంగాణ-మనోహరాబాద్



ఎమ్మెల్సీ ఎన్నికలకై గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు పెద్ద ఎత్తున ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు ఒంటిమామిడి మార్కెట్ మాజీ డైరెక్టర్ మాలోతు మంగ్యా నాయక్ పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో మంగ్యా నాయక్ ఓటరు నమోదు పత్రాన్ని స్థానిక డిప్యూటీ తహశీల్దార్ కౌశిక రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రాడ్యుయేషన్లు ఓటర్ నమోదును త్వరగా చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల ఐదు వరకు మాత్రమే సమయం ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

బీవీఆర్ఐటీలో రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం గురువారం విజయవంతమైంది. ఈ రక్తదాన శిబిరాన్ని ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, రవీంద్రబాబులు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ప్రాణదానం చేసినట్లని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఈ రక్తదాన శిబిరానికి 250 మంది వరకు విద్యార్థులు, సిబ్బంది హాజరై రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్, దశరథ రామయ్య, ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు.

ఆర్‌బీఐ క్విజ్ రాష్ట్ర స్థాయి పోటీకి కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రిన్సిపాల్ డా.హుస్సేన్

నవతెలంగాణ-మెదక్ టౌన్



భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆర్‌బీఐ 90 పేరున రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహించారు. కళాశాలకు చెందిన బి.కామ్. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కావ్య, వైష్ణవి నవంబర్ 18న జరిగే రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక అయినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ పోటీని ఆన్ లైన్ విధానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, కామర్స్ అధ్యాపకులు డా.శరత్ రెడ్డి, డా.చంద్ర శేఖర్, శ్రీనివాస్, హరిత, రఫీక్ అభినందించారు.

ఓపెన్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-పాపన్నపేట

ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు తేదిని పొడిగించినట్లు ఓపెన్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మహేశ్వర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రియాజ్‌లు వెల్లడించారు. గతంలో సెప్టెంబర్ 30 వరకు ఉండగా ప్రస్తుతం రూ.200 లు ఫైన్‌తో ఈనెల 30 వరకు పొడిగించినట్లు వారు తెలిపారు. మిగతా వివరాలకు సెల్ నెంబర్ 99123 35581 లో కానీ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో కానీ సంప్రదించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

ప్రగతి ధర్మారంలో భారత సర్వీసుల బృందం

నవతెలంగాణ-రామాయంపేట



శిక్షణలో ఉన్న భారత సర్వీసుల బృందం మండల పరిధిలో ప్రగతి ధర్మారంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. బృందం సభ్యులు ఐపీఎస్ అధికారి గౌరవ్ అగర్వాల్, ఐఎఫ్ఎస్ అధికారి ముదిత్ కుమార్ వర్మ, ఐసిఎఫ్ఎస్ అధికారి రామ్ కిషన్, ఐఈసిఎస్ అధికారి విష్ణు, ఐసిఎల్ఎస్ అధికారులు దేవ్రత్, ప్రిన్స్‌లు గురువారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనంతో పాటు గ్రామంలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీడీవో షాజీలొద్దీన్, గ్రామ కార్యదర్శి మహేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

రాయలపూర్ వాసికి వ్యవసాయ శాఖలో ఉద్యోగం

నవతెలంగాణ-రామాయంపేట



మండలం రాయలాపూర్ గ్రామానికి చెందిన వడ్ల పవన్ కుమార్ వ్యవసాయ శాఖలో ఉద్యోగం సంపాదించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 148 మంది మండల వ్యవసాయ అధికారులను నియమించింది. ఈ కార్యక్రమంలో రాయిలాపూర్ గ్రామానికి చెందిన వడ్ల పవన్ కుమార్, కామారెడ్డి, జిల్లా మాచారెడ్డి, మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

గుర్తుతెలియని కాలిన మృతదేహం లభ్యం

నవతెలంగాణది-చిన్నశంకరంపేట



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల కాలిన మృతదేహాన్ని గుర్తించిన డాక్టర్ సాయి సింధు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతుని వయస్సు 30 సంవత్సరాలు ఉంటుందని, ఎవరో హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాన్ని రప్పించారు. శవాన్ని ఎవరైనా గుర్తుపట్టిన ఎడల పోలీసులకు సమాచారం అందించాలని రామాయంపేట సిఐ వెంకట్రాజా గౌడ్ తెలిపారు. స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు

కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోండి

- బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్

నవతెలంగాణ-రామాయంపేట



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు ఉమామహేశ్వర్ కోరారు. గురువారం మండల పరిధిలోని సుతార్ పల్లి, శివాయిపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించకుండా, కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. అధికారులు రైతులకు ఇబ్బంది, లేకుండా కొనుగోలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ-రామాయంపేట



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శన మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సాగౌడ్, ఉపాధ్యాయ బృందం దివ్య, శంకరయ్యలు ఉన్నారు.

సీలింగ్ భూములపై రియాల్టర్‌ల కన్ను

• సీపీఐ(ఎం) నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు

నవతెలంగాణ-కౌడిపల్లి





మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 70లో 124 ఎకరాల 6 గుంటల ప్రభుత్వ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు 16 ఎకరాలను పట్టాగా మార్చుకొని హైదరాబాద్‌కు చెందిన వారికి అమ్ముకుంటున్నారని సీపీఐ(ఎం) నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 70 సర్వే నంబర్ పూర్తిగా ప్రభుత్వ భూమి, కానీ అందులో 16 ఎకరాలు ధరణి వచ్చిన తర్వాత ఎలా పట్టాగా మారిందని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ఉన్నత అధికారులు అవినీతికి పాల్పడుతు, ప్రభుత్వ భూమని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెటడం సిగ్గుచేటన్నారు. గతంలో ఇదే సర్వే నంబర్‌లో ప్రభుత్వం సుమారుగా 40 మందికి సర్టిఫికెట్లు ఇచ్చినా నేటికీ 6,7 మంది రైతులకు పొజిషన్ చూపలేదాన్నారు. ఈ 16 ఎకరాలు హైదరాబాద్‌కు చెందిన బడా బాబులు చేతులు మారుస్తూ ప్రభుత్వ ఆస్తికి గండీ కొడుతున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతధికారులు స్పందించకపోవడం సరైనది కాదన్నారు. జిల్లాలో ధరణి వచ్చిన తర్వాత అనేక భూముల రికార్డులను తారుమారు చేస్తున్నారని మోర పెట్టుకున్న సరిచేయలేని అధికారులు వారికీ వాటాలు ఇస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రం ధరణిలో లేనిదీ ఉన్నట్లుగా తయారు చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. 2018లోనే సీలింగ్‌లో ఉన్న భూమిని ఒక బడా రియల్ వ్యాపారికి ముడుపులు తీసుకొని పట్టాగా మార్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరుపేదలతో 70 సర్వే నంబర్‌లో ఎర్ర జెండాలు పాతుతామని తెలిపారు.



నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు

• సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు
• ఎంఈఓ తారాసింగ్

నవతెలంగాణ నర్సాపూర్



ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తప్పవని ఎంఈఓ తారాసింగ్ అన్నారు గురువారం ఆయన నర్సాపూర్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నర్సాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ సీట్లు పూర్తిగా భర్తీ అయినట్టు ఆయన తెలిపారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అలాగే విద్యార్థులు మంచిగా అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు సిఆర్ పి భైరవ్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ గౌడ్ ఉన్నారు

డిజిటల్ పంట సర్వే రైతులకు ఉపయోగం

• వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ

నవతెలంగాణ-రామాయంపేట



డిజిటల్ పంట సర్వే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి వ్యవసాయ ఉన్నతాధికారులు వ్యవసాయ డివిజన్ పరిధిలో వ్యవసాయ అధికారులు డిజిటల్ పంట సర్వే గురువారం ప్రారంభించారు. రామాయంపేటలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ డివిజన్ వ్యాప్తంగా 14 క్లస్టర్లలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో రైతుల సర్వే నంబర్‌లు, సబ్ డివిజన్ల వారీగా డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ట్ సర్వే నిర్వహించారని, క్షేత్రస్థాయిలో ఏర్పడిన పలు సాంకేతికపరమైన ఇబ్బందులను, ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేశామన్నారు. డిజిటల్ క్రాఫ్ట్ విధానం ద్వారా క్లస్టర్ వారిగా మండలాల వారీగా ఎంత విస్తీర్ణంలో పంటలు పండిస్తున్నారు. దిగుబడి అంచనా, వచ్చే సీజన్‌కు సంబంధించి ఎరువులు, విత్తనాల ప్రణాళిక చేసుకోవడానికి ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో పోలీసు కళాబృందం అవగాహన

నవతెలంగాణ-రామాయంపేట



మంత్రాలు బాణామతి అనేవి మూఢనమ్మకాలని, వాటిని ఎవరు నమ్మవద్దని రామాయంపేట ఎస్సై బాలరాజు సూచించారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసులు కళాబృందంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గతవారం మంత్రాల నెపంతో ఓ మహిళను నిప్పంటించి హత్య చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మంత్రాలు అనేవి లేవని గ్రామస్తులకు వివరించారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, ట్రాఫిక్ నియమాలు, మూఢనమ్మకాలు, బాణామతి పై ప్రజలకు అవగాహన కల్పించారు. బాణామతి పేరుతో దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనారోగ్యంతో సీపీఐ(ఎం) నాయకుడు సత్యం మృతి

- నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు బాలమణి, కే మల్లేశం

నవతెలంగాణ-రామాయంపేట



ఫైల్

గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న సీపీఐ(ఎం) నాయకులు లింగొల్ల సత్యం గురువారం తుది శ్వాస విడిచారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొల్లిపర్తి గ్రామానికి చెందిన లింగొల్ల సత్యం జిల్లా కమిటీ సభ్యులుగా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులుగా, ఇతర కార్మిక సంఘాల నాయకులుగా దశాబ్దాల పాటు కార్మికుల సంక్షేమం కోసం పనిచేశారు. ఇటీవల అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. సీపీఐ(ఎం) పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బాలమణి, జిల్లా కమిటీ సభ్యులు కే మల్లేశం, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సత్యం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి

నవతెలంగాణ-రామాయంపేట



విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి చెందిన ఘటన గురువారం మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చాకలి నాగరాజు అనే రైతు ఉదయం పొలం వద్దకు వెళ్లి, మోటారు వద్ద తెగిపడిన విద్యుత్ తీగలను సరి చేస్తూ, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రామాయంపేట పోలీసులు, ఘటన స్థలాన్ని చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చిరకాల కోరిక నెరవేరింది

• మాటలు కాదు చేతల్లో పని చేస్తాం
• ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్



నవతెలంగాణ-మెదక్/మెదక్ టౌన్'హవేలి ఘనపూర్

మెదక్ ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్‌లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ, ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండ సురేఖ, ఎంపీ రఘునందన్ రావులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ స్వతహాగా తాను వైద్యుడినని, మెదక్ జిల్లా ప్రజల కష్టనష్టాలు తెలిసిన వాడిగా మీ కష్టాల్లో పాలుపంచుకుంటానన్నారు. ప్రజల కష్టాలు తీరుస్తానని, మాటల్లో కాదు తాను చేతల్లో పనిచేస్తూ ప్రజల బాగోగుల కోసం పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ వెనకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ రావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైద్య కళాశాల వల్ల హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్యం కోసం వెళ్లకుండా వైద్యం అందుబాటులోకి రావడం గొప్ప విషయమన్నారు. ఎంబిబిఎస్ తరగతులలో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సీట్లు దక్కడం అందులో విద్యార్థినిలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఓపికతో సేవ చేసే విద్యార్థులు దొరికారన్నారు. రాజకీయాలకతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని, పూర్తిస్థాయి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తరగతులను ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమని ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలన్నారు. మెడికల్ కళాశాల కోసం చాలామంది కష్టపడ్డారని వారి కష్టానికి ఫలితం దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

• నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.

నవతెలంగాణ-చిలిపిచేడ్



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులు పం డించిన ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలలోనే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం, అజ్జమారి, బండపోతుగల్, ఫైజాబాద్, సోమక్కపేట్, శిలాంపల్లి, చిలిపిచెడ్, చండూర్, గౌతాపూర్, చిట్కుల్, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో పోచయ్య , తహసీల్దార్ ముసాదిక్, ఎంపీడీవో ఆనంద్, సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు కోసం మంత్రులకు వినతి

• కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్

నవతెలంగాణ-కొల్చారం



మండల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ కోరారు. ఈ మేరకు జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం గత కొంత కాలంగా నిధులు లేక అసంపూర్తిగా ఉందన్నారు. అందుకోసం రూ.60లక్షలు, అలాగే మండలంలో బీసీ కుల సంఘాలు ఎక్కువగా ఉన్నందున బీసీ కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం రూ.1 కోటి 50లక్షలు, పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం కోసం రూ.2 కోట్లు, కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనం నిర్మాణం కోసం రూ.30లక్షల నిధులను మంజూరు చేయాలని మంత్రులను కోరారు. మంత్రులను కలిసిన వారిలో గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, దేవన్న శేఖర్, మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

గ్రామాలలో త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

• తహసీల్దార్ గ్రేసీ బాయ్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట



మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించాలని తహసీల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఐకేపీ పీఏసీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఐకేపీ ఆధ్వర్యంలో 7 సెంటర్లు, పీఏసీఎస్ ఆధ్వర్యంలో మూడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే గ్రామాలలో సైతం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శరణప్ప, ఐకేపీ ఏపీఎం గోపాల్ , సీఈఓ రవీందర్, పీఏసీఎస్ ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట్



మండల పరిధిలోని నందగోకులం, నగరం తండా గ్రామాలలో గురువారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని, ప్రైవేటు దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతులు ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వెంకట స్వామి గౌడ్, నగేష్ యాదవ్, గేమ్ సింగ్,అరుణ్, రాజు యాదవ్, రైతులు ఆంజనేయులు, మల్లేశం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను రద్దు చేయాలి

• ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకి వినతిపత్రం
• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్

నవతెలంగాణ-మెదక్ టౌన్



జిల్లాలో ప్రవేటు స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకపోవడం వల్ల తరచూ పప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా అధ్యక్షుడు సంతోష్ అన్నారు. జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు స్కూల్ బస్సు యాక్సిడెంట్ వల్ల నలుగురు విద్యార్థులు చనిపోయారన్నారు. ఫిట్ నెస్ లేని బస్సులను రద్దు చేయాలని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకి వినతిపత్రం సమర్పించారు. స్థానికంగా ఉన్న ఎంఈఓలు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కూల్ బస్సు ఫిట్నెస్ లేని వాటిని రద్దు చేయాలన్నారు. మన జిల్లాలో అలా జరగడం లేదన్నారు. దానికి భిన్నంగా అలాగే బస్సులలో విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్తున్నారు. అలాగే నిన్న పెద్ద శంకరంపేటలో ఉన్న శ్రీ సాయి చైతన్య స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థిని చనిపోవడం జరిగిందని, విద్యార్థిని చనిపోవడానికి డ్రైవర్ నిర్లక్ష్యమేనన్నారు. శ్రీ సాయి చైతన్య స్కూలు గుర్తింపును రద్దు చేసి స్కూల్ యజమాన్యం నుంచి నష్టపరిహారం రూ.20 లక్షలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అజయ్, భానులు పాల్గొన్నారు.

30న బీసీ కమిషన్ బృందం పర్యటన

నవతెలంగాణ-మెదక్



ఈ నెల 30న రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటనకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కమిషన్ చైర్మన్ నిరంజన్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కమిషన్ పర్యటన వివరాలు వెల్లడించారు. ఉమ్మడి మేదక్ జిల్లాకు సంబందించిన అభిప్రాయ సేకరణ 30న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉంటుందని తెలిపారు. చైర్మన్ నిరంజన్ నేతృత్వములో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్‌తో కూడిన బృందం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయాలు స్వీకరించనుందని పేర్కొన్నారు.మెదక్, సిద్దిపేట్. సంగారెడ్డి జిల్లాలకు చెందిన రాజకీయ పార్టీలు బి సీ సంఘాల ప్రతినిదులు తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలుపవచ్చున్నారు. రాష్ట్రములో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపత్యములో కల్పించాలిసిన రిసర్వేషన్లు దామాషా వివరాల పై అభిప్రాయాలను కమిషన్ సేకరించ నున్నట్లుగా వెల్లడించారు. ఆసక్తి గల వారు రాత పూర్వక సమర్పణలు అభ్యర్థనలను నేరుగా వారికి అందిచవచ్చు అని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేసిత నమూనాలు 06 సెట్లతో కూడిన వెరిఫికేషన్ అఫిడవిట్‌ను తెలుగులో ఇంగ్లిష్‌లో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబందిత కేసుల వివరాలను పేర్కొంటూ అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చు అని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశములో అడిషనల్ కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు బీ సీ అభివృద్ధి అధికారి ఎం. నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్సింగి



మాజీ టెలికం బోర్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్ జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావును హైదారాబాద్‌లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాజేష్ తన జన్మదిన వేడుకలను హన్మంతరావు సమక్షంలో చేసుకుని ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మండల ఫిషెర్మెన్ చైర్మన్ సుధాకర్, ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు చందూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

• వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - రామాయంపేట



ఆగి ఉన్న లారీని ఢీకొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన రామయంపేట శివారు లోని మెదక్ రహదారిలో జరిగింది. మర్కు వెంకటేష్ అనే వ్యక్తి గురువారం మెదక్ వైపు నుంచి రామాయంపేట వైపు ద్విచక్ర వాహనంపై వస్తూ మెదక్ రోడ్డులో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగా 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఆస్పత్రికి తరలించారు.

జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ , నేషనల్ హైవే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్ధిపేట-సిరిసిల్ల జాతి రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించి ఇన్ టైమ్‌లో పూర్తి చెయ్యాలని అన్నారు. అలాగే మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారిలో మెదక్ సిద్ధిపేట మధ్య నిర్మాణం పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఆర్డీఓ సధానందం, నేషనల్ హైవే ఈఈ బలరామకృష్ణయ్య, సంబంధిత మండలాల తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు

స్వేరోస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

- రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య స్వేరో



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో 27న నిర్వహించనున్న స్వేరోస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని స్వేరో నెట్ వర్క్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య స్వేరో కోరారు. గురువారం మండల కేంద్రంలో స్వేరోస్ జాతీయ సదస్సు కన్వీనర్ బొర్ర సురేశ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సు సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య స్వేరో, రాష్ట్రాధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య స్వేరో, దారమల్ల ప్రకాష్ స్వేరో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మాతంగి మారుతి హజరయ్యారు. ఈ సందర్భంగా బలుగురి దుర్గయ్య స్వేరో మాట్లాడారు. స్వేరోస్ జాతీయ సదస్సుకు వ్యవస్థాపకుడు ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ హజరవుతున్నారని రాష్ట్రంలోని స్వేరోస్ నెట్ వర్క్ నాయకులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కన్వీనర్స్, కో కన్వీనర్‌లు, ఉపాధ్యక్షులు, జిల్లాధ్యక్షులు ఉప్పులేటి బాబు స్వేరో తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్లల్లోనే వడ్లు అమ్మాలి



- దళారులను నమ్మి నష్టపోవద్దు
- స్పెషల్ ఆఫీసర్ జోగు ప్రభుదాస్

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

రైతులు పండించిన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్లో అమ్మి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని స్పెషల్ ఆఫీసర్ జోగు ప్రభుదాస్ అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచ్ పర్షరాములు తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు. రైతులు పొలాలవద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధరతో సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 లను రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన మూడు రోజుల్లో డబ్బులను జమ చేస్తుందన్నారు. అనంతరం సన్నరకం ధాన్యం కొనుగోలుకు తిమ్మాపూర్‌లో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసినట్లు సీసీ బాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, వీవోఏ గౌతమి, వీవోవోబీలు రేణుక, రాజవ్వ హమాలీ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, కనకయ్య, గ్రామ రైతులు సతీష్ గౌడ్, పర్షయ్య, కనకయ్య, తదితరులు ఉన్నారు

రైతు కుటుంబానికి అండగా రైతు బీమా

నవతెలంగాణ-మిరదొడ్డి



రైతు బీమా రైతు కుటుంబానికి అండగా నిలిచిందని మాజీ సర్పంచ్ వంజరి శ్రీనివాస్ అన్నారు. గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన నర్మెట్ట ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అయనకు రైతు బీమా ఇన్సూరెన్స్ ఉండడం మూలంగా మాజీ సర్పంచ్ వంజరి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రోహిత్‌తో కలిసి ఎల్లయ్య కుటుంబానికి రైతు బీమా ప్రొసిడింగ్ పత్రాన్ని అందించారు. ఆయన వెంట బోయిని రాజేశ్వర్ నర్మేట రంజిత్ కుమార్ బోరం యాదయ్య, బెద్రమైన మురళి, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సా యపల్లి, చేర్యాల మండ లంలోని అర్జున్ పట్ల, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామెడీ జీవన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. రైతులు వరి కోసిన వెంటనే తమ కల్లాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్యారి కమలాకర్ యాదవ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ముస్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రామ్ రెడ్డి, సీసీలు సిద్ధి మల్లయ్య, మహేందర్, స్వర్ణ వీవో అధ్యక్షురాలు పోతుగంటి నవనీత, కార్యదర్శి మంజుల, కోశాధికారి సుశీల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా రైతులకు ధీమా



- మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్

నవతెలంగాణ-మర్కుక్

రైతు ప్రమాదవశాత్తు మృతి చెందితే , రైతు బీమా పథకం పేద రైతు కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. ఇటీవల మర్కుక్ గ్రామానికి చెందిన అచ్చంగారి అశోక్ (36) బైకు అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు రైతు బీమా పథకానికి అర్హులై ఉండడంతో గురువారం మృతుని నామిని వివరాలును దగ్గరుండి వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్ తో కలిసి సేకరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ రైతు బీమా పథకం మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తుందని, భూమి పట్టా ఉన్న రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాదికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా పథకం అమలయ్యే విధంగా చూడాలని కోరారు. గ్రామస్థులు ర్యాకం స్వామి, తదితరులున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-నంగునూరు



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నంగు నూరు సొసైటీ చైర్మెన్ రమేశ్ గౌడ్ అన్నారు. గురువారం నంగునూరు మండల కేంద్రం తో పాటు ఘణపూర్, అక్కెనపల్లి కొండం రాజ్ పల్లి, సిద్దన్నపేట మార్కెట్ యార్డులో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఏఈఓ సాయి వర్మ, సొసైటి వైస్ చైర్మెన్, డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు, హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్వహణ భేష్


నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్వహణ బాగుందని సూర్యాపేట జిల్లా డీ ఎంఓ సంతోష్ కుమార్, డీఈఈ సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆ మార్కెట్‌ను వారు సందర్శించి చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న వ్యాపారాలను వారు పరిశీలించి పలు అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సూర్యాపేట కేంద్రంలో కూడా ఇలాంటి సమీకృతం మార్కెట్‌ను నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మార్కెట్ నిర్వాణ తదితర విషయాలను మార్కెట్ కార్యదర్శి జాన్ వెస్లీ వారికివివరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్సీ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో సీఎస్సీ సొసైటీ ఫర్టిలైజర్స్, ఫెస్టీసైడ్స్ సీడ్స్ ఆధ్వర్యంలో గురువారం పంటల సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన క్రిబ్కో మెనేజర్ వివేక్ మాట్లాడుతూ రైతులు, మొక్కజొన్న, వరి, పొద్దితిరుగుడు, పత్తి, పల్లి వంటి పంటలకు క్రిబ్కో కంపెనీ శివారిక గుళికలు, యూరియా, కాంప్లెక్స్ వంటి ఎరువులను తగిన మోతాదులో వాడుకోవాలన్నారు. నాణ్యమైన ఎరువుల వాడకంతోనె పంటపై లాభాలను పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్సీ సొసైటీ నిర్వాహకుడు మానాల సాయిబాబు, రైతులు, పాల్గొన్నారు.

సర్వీస్ బుక్స్ పంపిణీ చేసిన నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్



మండలంలో 2024 డీఎస్సీ ద్వారా విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు ఎస్టీటీయూ జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 15 మంది ఉపాధ్యా యులకు సర్వీస్ పుస్తకాలు, ప్రాన్ ఫామ్స్, టీఎస్‌జీఎల్ఐసీ ఫార్మ్ అందించినట్లు మండల అధ్యక్షులు అంకం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీటీల సమస్యల పరిష్కారం కోసం కేవలం ఎస్టీటీయూ పోరాటం చేస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్టీటీలకు ఓటు హక్కు కోసం కూడా పోరాటం చేస్తుందన్నారు. ఉన్నత ఉపాధ్యాయుల ఎస్టీటీ ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసం సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు పృథ్వి, మొహినుద్దిన్ పాల్గొన్నారు

రైతులకు వెంటనే పూర్తి రుణమాఫీ చేయాలి

- రైతు భరోసా పథకం అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-జగదేవపూర్

రెండు లక్షల దాటిన వారందరికీ , వివిధ కారణాల రీత్యా ఆగిన రుణాలను మాఫీ చేయాలని సీపీఐ(ఎం) సిద్ధిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణాలు మొత్తం మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని కానీ అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. ఇప్పటికే కోట్లాది మంది రైతులు రెండు లక్షల పైగా ఉన్న నగదును బ్యాంకులో డిపాజిట్ చేశారని అన్నారు. బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఆధార్ కార్డు పేర్ల తప్పులు పేరు బ్యాంకులో సరిగా నమోదు కాకపోవడం వివిధ కారణాలు రిత్య ఆగిన రుణాలను కూడా మాఫీ చేయాలని అన్నారు. ఆగస్టు లోపు పూర్తి అమలు చేస్తామని తెలిపిన ప్రభుత్వం ఆర్థిక సమస్యల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణాలు మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు సామాన్య ప్రజలకు రైతులకు ఇచ్చేటప్పుడు కాలయాపన చేస్తుంటాయని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన అన్ని రకాల పథకాలకు వెంటనే నిధులను విడుదల చేసి పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సమస్యల పేరుతో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆందోళన గురి చేయొద్దని సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తిగుల్ శాఖ కార్యదర్శి యాదవరెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యంకు మద్దతు ధర

- దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి



నవతెలంగాణ-రాయపోల్

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆ కేంద్రాల్లోనే ధాన్యంకు మద్దతు ధర పొందుతారని దౌల్తాబాద్ ఐకేపీ ఏపీఎం యాదగిరి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకేపీ కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని సీఏలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జహీర్, వివిధ సీసీలు బాల్ రాజు, నాగరాజు, వైకుంఠం, సునీత, లక్ష్మణ్, కనక రాజు, మహేష్, ఏఈఓల సంతోష్, బాపురాజ్, సునంద, శిరీష, వివిధ పార్టీల నాయకులు ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఏసు, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులపై రాజకీయం మాని పరిహారం ఇవ్వండి

- సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ భూ నిర్వాసితులపై రాజకీయం చేయకుండా పరిహారం అందించాలని సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన సమయంలో ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా నేడు మేము నిర్వాసితులకు దేశంలో ఎక్కడా లేని పరిహారం అందించామని గొప్పలు చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు. నిర్వాసితులపై పోలీసులతో లాఠీ చార్జి చేపట్టి, తుపాకులతో కాల్పులు జరిపిన ప్రభుత్వం మీదని వ్యతిరేకించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వాసి తులకు నాణ్యత లేని ఇల్లు కట్టించి, ప్లాట్లు కేటాయించక నిర్వాసితులతో ఆడుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించి సరియైన త్రాగు నీరు అందించలేదని, స్మశాన వాటికలు లేక నిర్వాసితుల తీవ్ర ఇబ్బందులకు గురియైన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటి వరకు కూడా పరంపోగు భూముల పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం రిజిస్ట్రేషన్ లాంటి పరిహారం అందించకపోవడం చాలా దారుణం అన్నారు. అలాగే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కూడా నిర్వాసితులపై రాజకీయం చేయకుండా, ఇప్పటికైనా నిర్వాసితులకు న్యాయం చేయాలని, వారికి రావలసిన పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, గజ్వేల్ నియోజకవర్గ పార్టీ నాయకులు పోచయ్య, రాజం, బిక్షపతి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి ఫ్యాన్లు, కుర్చీలు అందజేత

నవతెలంగాణ-సంగునూరు



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి గురువారం బీఆర్ఎస్ యువ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.25 వేల విలువగల ఫ్యాన్లు, కుర్చీలు, ఇతర సామాగ్రిని కార్యాలయ సిబ్బంది సమక్షంలో అందించారు. విలువైన వస్తువులను అందించిన ఆయనకు తహసీల్దార్ జి.సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లు లింగం, జయసూర్య కార్యాలయ సిబ్బంది ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, వీఆర్ఆర్ టీం సభ్యులు అనంతారం రఘుపతి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి, ఉపాధ్యక్షుడు అప్పల శేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాశబోయిన సంపత్ యాదవ్, బీఆర్ఎస్వీ సిద్ధిపేట నియోజకవర్గ అధికారి ప్రతినిధి పెంబర్తి అనిల్ యాదవ్, సీహెచ్.మధు, కోల శ్రావణ్ గౌడ్, సురేశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-గజ్వేల్

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతు సంపూర్ణంగా సహకారం అందిస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ఆర్యవైశ్య మహాసభ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన జగ్గయ్యగారి శేఖర్ గుప్త, గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తో 50 ఏండ్లుగా ఆర్యవైశ్యులు అండగా ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతోమంది ఆర్యవైశ్యులకు క్యాబినెట్లు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు దక్కినట్లు అన్నారు. అన్ని ఎన్నికల్లో ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కి సహకరించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తుంది అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఆర్యవైశ్యులకు కావలసిన సౌకర్యాలను కాంగ్రెస్ సమకూరుస్తుందని అది తన బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. అనంతరం పట్టణ శివారులో నిర్మిస్తున్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం, శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్ గుప్త, మండల ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్త, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, మహాసభ నేతలు సూర ఆంజనేయులు గుప్త, మల్యాల భద్రయ్య గుప్త, అయితే సత్యం గుప్త, కొండపాక శ్రీనివాస్ గుప్త, తేరాల రాజు గుప్త, ఉమేష్ గుప్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహీర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి ప్రతిపాదనను మార్చాలి



నవతెలంగాణ-కొండపాక : జాతీయ రహదారి 365బీ నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వం ప్రతిపాదించినట్టుగా కాకుండా ప్రత్యా మ్నాయ మార్గాన్ని పరిశీలించాలని పలుగ్రామాల నాయ కులు, ప్రజలు ఎంపీ రఘునందన్ రావును గురువారం కోరారు. మండలంలోని మర్పడగ, ఖమ్మంపల్లి, తద్కపల్లి గ్రామాలమీదుగా ప్రతిపాదించిన మార్గాన్ని మార్చి ప్రత్యా మ్నాయ మార్గాన్ని పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి పాదించిన మార్గంలో మూడు గ్రామాల రైతులకు పుష్కల మైన నీటి సౌకర్యం ఉన్నందున ఏడాదికి రెండు పంటలు పండిస్తూ బ్రతుకుతున్నారని తెలిపారు. మంచి పంటలు పండే పొలాలు మీదుగా జాతీయ రహదారిని ప్రతిపాదిం చినందున సంబంధిత రైతులు తీవ్రంగా నష్టపోతూ, బతుకుదెరువును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ జాతీయ రహదారి ఖమ్మంపల్లి గ్రామ ఇండ్లకు అతి సమీపం నుంచి అనగా కేవలం 50మీటర్ల దూరం నుంచి వెళ్లుతున్నందువలన గ్రామ ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలిగే అవకాశం ఉందన్నారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామానికి ప్రధాన నీటి వనరైన ఏనె చెరువు మధ్యలో నుంచి వెళ్తుండడంతో ఖమ్మంపల్లి గ్రామానికి అతి ముఖ్యమైన నీటి వనరును కోల్పోయె ప్రమాదముందన్నారు. ప్రజలకు రైతులకు నష్టం కలగకుండా ఇంతకు ముందున్న రోడ్డును కలుపుతూ నిర్మించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, పలువురు రైతులు ఉన్నారు

మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం

- నిర్వాసితులను వేధిస్తున్న సమస్యలు.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను కాలనీలోని మౌలిక వసతుల సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు గత ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి దృష్టి పెట్టకపోవడంతో నిర్వాసితులకు నష్టం జరుగుతుందని ఆవేదన చెందారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం క్యాబినెట్లో ఎక్కడ కూడా చర్చించలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో వేముల గట్టులో దీక్ష చేసి అనేక హామీలు, శాసనసభ ఎన్నికల ముందు నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ప్యాకేజీ రావడం లేదని , ప్లాట్లు పంపిణీ చేయలేదని, రిజిస్ట్రేషన్లు నిలిపి వేసినట్లు అన్నారు. ప్రాజెక్టు భూసేకరణ సమయంలో నిర్వాసితులు వారి సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాల ఫలితంగానే నిర్వాసితులు కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ ఇప్పటికీ నిర్వాసితులకు అప్పటి ప్రభుత్వం చెప్పిన గుడికి గుడి, బడికి బడి, ఇల్లుకు ఇల్లు, నిర్వాసితులకు ఉపాధి హామీల మాటలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయని అన్నారు. నిర్వాసిత కాలనీలో కుటుంబ సభ్యులు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్మశానవాటికలు సైతం నిర్మించలేదని అన్నారు. ఇప్పటికీ ముంపు బాధితులకు సంపూర్ణ న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా తొందరగా చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో నిర్వాసితుల మద్దతుతో మరో పోరాటం చేయడానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య గజ్వేల్ పార్టీ నాయకులు బండ స్వామి పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ వెంటనే ప్రకటించాలి

- ప్రకటించేంత వరకు ప్రభుత్వంపై ఉద్యమం ఆగదు
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్ రెడ్డి, ప్రశాంత్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవిన్యూ డివిజన్ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు డివిజన్ వెంటనే ప్రకటించి ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద గురువారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా రాష్ట ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేండ్లుగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించకోకుండా ప్రభుత్వమే కోల్పోయిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ సభలో అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలైనా రెవిన్యూ డివిజన్ ప్రకటించకపోవడం సరికాదని అన్నారు. వెంటనే డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జేఏసీగా ఏర్పడి గత తొమ్మిదేండ్లుగా అనేక పోరాటాలు నిర్వహించామని, అప్పుడు జేఏసీలో ఉన్న కొందరు నాయకులు వారి వ్యక్తిగత స్వార్థ కోసం ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉంటూ జేఏసీ పేరిట పబ్బం గడుపుతున్నారని అధికారంలో ఉండి ప్రభుత్వం పై ఏరకమైన పోరాటాలు నిర్వహిస్తారని, రోడ్లపై ధర్నాలకు, రాస్తారోకోలకు వస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులను ఏకం చేసి ఎస్ఎఫ్ఐగా దశల వారీ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్, డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్, ప్రసాద్, రంజిత్, రాజు, శివ, ప్రశాంత్, ప్రవీణ్, భరత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యాన్ని దళారుల పాలు చేయ వద్దు

- రాయపోల్ ఏపీఎం ఆస కిషన్



నవతెలంగాణ-రాయపోల్

రైతులు పండించిన వరి ధాన్యంను విక్రయించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఆ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని రాయపోల్ ఐకేపీ ఏపీఎం కిషన్ కిషన్, ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి, రామారం, రాంసాగర్, అంకిరెడ్డిపల్లి, వడ్డేపల్లి, ఎల్కల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తరలించి తగిన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకేపీ సిబ్బంది అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని పేర్కొన్నారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ఐకేపీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ధాన్యం వచ్చిన వెంటనే తేమశాతం పరిశీలించి వెంటనే తూకం వేయాలని సూచించారు. వానకాలం సీజన్లో రైతులు ఎక్కువ శాతం వరి సాగు చేశారని ధాన్యం కూడా అధిక శాతం వచ్చే అవకాశం ఉందని ఐకేపీ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు రాజేశ్వరరావు, ప్రవిణ్ కుమార్, కిష్టయ్య, రవీందర్, పంచాయతి కార్యదర్శి యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెయింటర్ రవి, నాయకులు వెంకట్, మాజీ సర్పంచ్ చిరంజీవి, వీవోఏ శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి పాల్గొన్నారు

సిద్దిపేటలో పర్యటించిన కమిషనర్లు

నవతెలంగాణ-సిద్దిపేట



స్వచ్ఛ సిద్దిపేట వైపు అడుగులు వేయుటకు మొదలుపెట్టి ఇంటింటి చెత్త సేకరణ విజయవంతం కావడం, ప్రతి ఇంటి నుంచి వెలువబడిన చెత్తను తడి, పొడి, హానికర వేరు చేసి ఇచ్చుటలో గృహ నివాసితులకు అవగాహన కల్పించడంలో సిద్దిపేట పురపాలక సంఘం విజయవంతమైందన 11 పురపాలక సంఘాల కమిషనర్లు, అధికారులు గురువారం సిద్దిపేటలో పర్యటించారు. ప్రతిరోజు ఇంటి నుంచి వెలువడి చెత్తను ఏ రకంగా తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారో వారు పరిశీలించారు. పట్టణంలో ప్రతి శుక్రవారం, మంగళవారం పొడి చెత్త మిగతా వారాల్లో తడి చెత్త వేరు చేసి ఇచ్చి విధానాన్ని పరిశీలించారు. 43వ వార్డులలో పర్యటిస్తూ గృహ నివాసితులతో మాట్లాడి చెత్త వేరు చేయు విధానం అడిగి తెలుసుకున్నారు. విద్యావర్ధిని పాఠశాలలో విద్యార్థులతో, ఉపాధ్యాయులతో చెత్త వేరు చేయు విధానంపై మాట్లాడారు. ఇంటింటి నుంచి సేకరించిన తడి చెత్తను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో బుస్సాపూర్‌లో ఏర్పాటు చేసిన గృహ వ్యర్థాల నుంచి సీఎన్‌జీ ఉత్పత్తి చేసే బయో గ్యాస్ ప్లాంట్‌ను సందర్శించారు. గృహాల నుంచి సేకరించిన మొత్తం తడి వ్యర్థాలను మొదట ప్లాంట్‌లో చూర్ణం చేస్తారనీ, దానిని మూడు రోజుల పాటు జీర్ణక్రియకు ముందు ఉన్న ప్లాంట్‌లో నిల్వ చేస్తారనీ, తరువాత దానిని మరొక ట్యాంక్‌లోకి విడుదల చేస్తారనీ, మీథేన్ గ్యాస్ ఉత్పత్తి అయ్యే ట్యాంక్‌లోకి సిబ్బంది సూక్ష్మజీవులను విడుదల చేస్తారనీ, మీథేన్ నుంచి సీఎన్‌జీ వెలికితీసిన తర్వాత గ్యాస్‌ను సిలిండర్లలో నింపుతారని వారికి సిబ్బంది వివరించారు. బయోమైనింగ్‌లో వెలువడే జీవ ఎరువును పరిసరాల్లోని రైతులకు అతి తక్కువ ధరలో అమ్ముతున్నామని తెలిపారు. పాత బట్టలను దహనం చేసే ఇన్సినరేటర్‌ని, మానవ వ్యర్థాలను శుద్ధి చేసే ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ వద్ద ఉన్న పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. పొడి చెత్త ఎంత వస్తుంది, వచ్చిన పొడి చెత్తను కంప్రెసర్ మిషన్ ద్వారా ముద్దగా తయారుచేసి విక్రయానికి తరలించడం వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణతోపాటు ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం అన్ని హంగులతో నిర్మించిన స్వచ్ఛ బడిని అధికారులు సందర్శించారు. స్వచ్ఛ బడి నిర్మాణంలో వ్యర్థాలతో రూపొందించిన ప్లాస్టిక్‌తో తయారైన ఇటుక, టైల్స్‌ను పరిశీలించారు. పాత బొంగులు, సైకిల్ రీమ్‌లతో స్వచ్ఛ బడిలో నిర్మించిన ప్రహరీ పరిశీలించారు. స్వచ్ఛ బడిలో చెత్త సేకరణ, చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేయడం, చెత్తతో సంపదను సృష్టించడం, చెత్తతో ఇండ్లలోనే ఎరువుల తయారీపై అవగాహన కల్పించడం, వ్యర్థ సామగ్రితో వివిధ కళాకృత్తులకు రూపకల్పన, సేంద్రియ ఎరువులతో పూల మొక్కలు, కూరగాయలను సాగుచేయడం వంటి అంశాలపై అన్ని వర్గాలకు పాఠాలు బోధించే డిజిటల్ తరగతి గదిలో అధికారులు కూర్చుని పట్టణంలో జరిగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు, కమిషనర్ అశ్రిత్ కుమార్, వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ సభ్యులు, 11 పురపాలక సంఘాల కమిషనర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కొండపాక : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. కొండపాక మండలంలోని రవీంద్ర నగర్, దర్గా, జప్తి నాచారం, ఖమ్మం పల్లి, గిరాయి పల్లి గ్రామాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ దిలీప్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మగ్దుమ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులందరూ ఆరబెట్టిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ గ్రేడ్‌కి రూ.2300 చెల్లిస్తుందన్నారు. రైతులు సన్న రకం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ప్రభుత్వం రూ.500 బోనస్ వస్తుందన్నారు.

జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి



- టీఎన్జీవో

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీమరం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించినట్లు టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రం రెడ్డిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ హైదరాబాదులో వారిని కలిసి వినతిపత్రం ఇవ్వగా, సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికితీకెళ్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్‌లో, మెదక్ , సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల ఉద్యోగుల ప్రమోషన్లలో గాని, మిగతా విషయాల్లో నష్టపోయారని, 317 మీద ఉపసంఘంలో సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని రాబోయే రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరికీ, ఉమ్మడి మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండ సురేఖకి కూడా టీఎన్జీవో సిద్దిపేట పక్షాన వినతి పత్రాలు పత్రాలు సమర్పించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పోతుల సత్యనారాయణ, అజీమ్, సాయి, సాయి రమేష్ లో పాల్గొన్నారు.

టోల్ ఫ్రీ నంబర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా న్యాయమూర్తి

నవతెలంగాణ-సిద్దిపేట




న్యాయ సహాయం, మార్గదర్శకత్వం కోరుకొనే వారికి ఈ హెల్ప్ లైన్ 15100 ఇంటరాక్టిక్ వాయిస్ రెస్పాన్స్‌గా పని చేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్మన్ సాయి రమాదేవి తెలిపారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ హెల్ప్ లైన్ ద్వారా చట్టపరమైన సహాయ సేవలు అందించబడతాయని, అందరికి సమన్యాయం అందించాలనే సంకల్పంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ వారు ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకోచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమములో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి, జడ్జీలు మిలింద్ కాంబ్లే, చందన, శ్రావని యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్ట్, న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి

- సీపీ.డాక్టర్ బి.అనురాధ


నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సలీమ్ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించగా, అతని కుటుంబ సభ్యులకు పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా రూ.7.9లక్షల చెక్కును సీపీ అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాసటగా నిలుస్తుందన్నారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏట యాదమ్మ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె రవీందర్ రెడ్డి, సలీమ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనాథలకు చేయూతగా మండల కాంగ్రెస్

నవతెలంగాణ-బెజ్జంకి



అనాథలకు మండల కాంగ్రెస్ నాయకులు చేయూతగా నిలుస్తున్నారు. గురువారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలోని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు, పిల్లలకు రాత పుస్తకాలు, దుప్పట్లు, బియ్యం, పప్పులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ బండిపెల్లి రాజు, నాయకులు బైరి సంతోష్, బాలవికాస సహాయకులు సుజాత, అన్నామేరి, వట్టి సుజాత, గాజే సుజాత, బండేలా సుజాత పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ


నవతెలంగాణ-తొగుట



మండంలోని తుక్కాపూర్ గ్రామంలో మానవత దృక్పథంతో హమాలీ సంఘం కార్మికులకు ఎలక్ట్రీషన్ కాంట్రాక్టర్ చిక్కుడు స్వామి ముదిరాజ్ నూతన వస్త్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ చెమటోడ్చి కష్ట పడి పనిచేసిన కార్మికులకు నూతన బట్టలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో హమాలీ కార్మికులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మద్దూరు



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని లద్నూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పూల రాజు (20) ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది బుధవారం గుర్తుతెలియని పురుగుల మందు త్రాగడంతో కుటుంబ సభ్యులు అతన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని సోదరి అనూష, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మెన్

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన పాఠకులు, యువత గ్రంథాలయాలు వినియో గించేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, గ్రంథ పాలకులు దాసరి రాజు, రిటైర్డ్ గ్రంథాలపాలకులు రవీందర్ రెడ్డి, అనీల్, రాము తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-దుబ్బాకరూరల్




మద్యం తాగొద్దని భార్య వాదించడంతో గడ్డి మందు (పురుగుల మందు)తాగిన భర్త చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గురువారం దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పంజ పంజా శ్రీనివాస్ రాజమణి దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.6 నెలల కిందట శ్రీనివాస్(49) గుండె సంబంధిత అపరేషన్ జరిగింది. అప్పటి నుంచి డాక్టర్లు మద్యం, కల్లు తాగోద్దని సూచించారు. ఈ నెల 22 న శ్రీనివాస్ మద్యం తాగి ఇంటికి వచ్చాడు. దీంతో భార్య డాక్టర్లు ఆరోగ్యం నయం అయ్యే వరకు మద్యం, కల్లు తాగోద్దని చెప్పిన ఎందుకు తాగొచ్చావ్ అని వాదించింది. నువ్వు నాకు చెప్తావా అంటూ బెదిరించి మరుసటి రోజు ఉదయం కనబడలేదు. కంగారు పడి భార్య కుటుంబీకులతో కలసి వెతకగా తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లడాన్ని గమనించి 108 లో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

తీగలకుంటపల్లిలో దొంగ హల్‌చల్

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ సమీపంలో గ్రామానికి చెందిన కొమ్మిడి కనుకవ్వ (60) అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును అపరిచిత వ్యక్తి దొంగిలించేందుకు ప్రయత్నించి పారిపోయిన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్తున్న వృద్ధురాలికి ఎదురుగా షైన్ బండిపై వస్తున్న అపరిచిత వ్యక్తి రోడ్డుపై ఎవరు లేని సమయంలో అడ్డుగా వచ్చి తన మెడలో ఉన్న గొలుసును లాక్కునే ప్రయత్నంలో క్రింద పడేసి చైన్‌ను లాగడం ప్రారంభించాడు. దీంతో ఒక్కసారిగా వృద్ధురాలు అరుపులు, కేకలు వేయడంతో కొద్ది దూరంలోనె ఉన్న తన కుమారుడు బాల్‌రెడ్డి గమనించి అటువైపుగా పరుగెత్తగా, గమనించిన అపరిచితుడు అక్కడి నుంచి తన ద్విచక్ర వాహనంతో కరీంనగర్ రోడ్డు వైపుగా పారిపోయాడని తెలిపారు. అనంతరం బాల్‌రెడ్డి 100కు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకొని సీసీ కెమెరా రికార్డులను పరిశీలించి, వివరాలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో కోహెడ మండలంలో ఒకింత చర్చనీయ అంశంగా మారింది. సంబంధిత వ్యక్తిని పోలీసులు పట్టుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి


నవతెలంగాణ-గజ్వేల్

అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంతో న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గురువారం నర్సారెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం ప్రజల కోసం త్యాగానికైనా సిద్ధమేనని తెలిపారు. అట్టడుగు వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మండలం అక్కారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు 7, 8 వార్డ్ మెంబెర్స్ బుడిగే ఎల్లం, అల్వాలా, లక్ష్మి నర్సింలు ఎర్రవల్లి బాబు, పంజా నరేష్ కటకం రాజు, డప్పు ప్రశాంత్, బుడిగే లక్ష్మణ్, కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, మాజీ సర్పంచ్ సుకేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి అక్కరం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నాయకులు రామా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ సెటిలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట



ఆర్ సెటిలో ఇస్తున్న శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. జిల్లా కేంద్రంలోని నూతన యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా 63 విభాగాల్లో 7 సెక్టార్ల వారిగా 30 రోజులు హాస్టల్ సౌకర్యంతో పలు విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు ఆర్ సెటి స్టేట్ కంట్రోలర్ చంద్రశేఖర్ కలెక్టర్‌కు తెలిపారు.ఇందులో ఇప్పటివరకు ఎంతమంది శిక్షణ ఇచ్చారు, ఎంతమంది నేర్చుకుని ఆయా రంగంలో ఉపాధి పొందుతున్నారని విషయాల గూర్చి డొమైన్ ట్రేనర్స్‌తో మాట్లాడారు. ముఖ్యంగా వ్యవసాయం, టైలరింగ్, ఆటోమొబైల్ రంగాల్లో ఎక్కువగా ఉపాధి పొందుతున్నట్లు కలెక్టర్‌కి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ సంస్థ అనేది ప్రతి ఒక్కరికి అవసరమని, 30 రోజులు నిబద్ధతతో నేర్చుకుంటే ఆ రంగంలో ఉపాధి పొందవచ్చుని అన్నారు. ప్రతి కోర్సు చాలామంది నేర్చుకుంటారు కానీ, నైపుణ్యం లేని వాళ్లకు ఈ కోర్సు యొక్క ప్రత్యేకత తెలిపి, వారికి ఉపాధి కల్పించేలా ట్రైనర్స్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంస్థ నిరుపేదల జీవితాల్లో ఒక వెలుగు నింపేదిగా ఉండాలని, వారీ కాళ్ళపై వారు నిలబడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొంత మంది మొక్కుబడిగా వచ్చి నేర్చుకునే వాళ్ళని సైతం ట్రైనర్స్ విభాగాల పట్ల ఆసక్తి కల్పించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో డైరీ ఫార్మ్, మష్రూమ్ ఫామింగ్, ఆటోమొబైల్, టైలరింగ్ లో బిజినెస్ పెంపొందించేందుకు ఎక్కువ పరిధి గలదని, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు అన్ని సౌకర్యాలతో కూడిన శిక్షణను తీసుకొని ఆయా రంగంలో ఉపాధి పొందాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కళాశాల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ వసతి గృహంలో డ్రింకింగ్ వాటర్ మిషన్ పాడైందని, డార్మేటరీ గదుల్లో ఫ్యాన్లు, లైట్లు సరిపడినన్ని లేవని, అదనపు గదులు, వాష్రూమ్స్ సైతం కావాలని డీఎస్సీ డీఓ కవిత కలెక్టర్‌కు తెలిపారు. అన్నిటికీ సానుకూలంగా స్పందించి వాటికి సంబంధించిన ఫైలు తయారు చేయాలని సూచించారు. తప్పనిసరిగా కావాల్సిన వాటిని ముందు చేయించుకోవాలన్నారు. వంట గదిలోకి వెళ్ళి వంట సిబ్బందితో మాట్లాడారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. వంట సామాగ్రి స్టోర్ చేసే గదిలోకి వెళ్లి పరిశీలించారు. బియ్యం, పప్పులు, ఉప్పు, నూనె కూరగాయలు గమనించారు. క్వాలిటీతో కూడిన వస్తువులు మాత్రమే ఉపయోగించాలని హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో

నవతెలంగాణ-చేర్యాల



ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. మండల పరిధిలోని దానంపల్లి గ్రామంలో గురువా రం గ్రామ సీపీఐ(ఎం) శాఖ మహాసభ బుస్సా మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను వెంకట మావో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా అనేకం ఉన్నాయని, ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని, ఈ పోరాటాల్లో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఏకం చేసి వారిని పోరాటాల్లో పాల్గొనేలా చేయాలని, పోరాటాల ఉధృతానికి గ్రామంలో పార్టీ బలోపేతం కావాలని అందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మహాసభలో పార్టీ గ్రామ నూతన కార్యదర్శిగా మడికంటి కాంతారెడ్డి, గ్రామ సోషల్ మీడియా బాధ్యునిగా బయటి వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యులు మల్కని ఎల్లయ్య, గొర్రె శ్రీనివాస్, గ్రామ పార్టీ కార్యకర్తలు బండారి రేగులు, గెల్లు కిష్టయ్య, బర్మా శంకర్, బర్మా శ్రీనివాస్, బైటి రామస్వామి, చెరువు నర్సింహులు, సింగరి శ్రీనివాస్, లింగాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించండి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



గౌరవెల్లి ప్రాజెక్టు ముంపు గురైన భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని గురువారం రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఈఎన్‌సీ అనిల్ కుమార్‌కు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి గౌరవెల్లి ముంపు బాధితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు పరిహారం వెంటనే ఇప్పించి ప్రభుత్వం అన్నివిధాల అందుకొని బాధితులు న్యాయం చేయాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గౌరవెల్లి ప్రాజెక్టు నష్టానికి గురైన భూ నిర్వాసితులకు అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో 18 ఏండ్లు నిండిన యువతులకు పరిహారం చెల్లించి న్యాయం చేయాలని, చట్టపరంగా నిర్వాసితులకు రావాల్సిన పరిహారం వసతులు వెంటనే కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ్మా, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, మాజీ జెడ్పీటీసీ అందే స్వామి, పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకొల రాజయ్య, బొయిని భాస్కర్, బద్దం ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

జీవో 29 రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం

- జీవో 29 ను ఉపసంహరించుకొవాలి
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్



జీవో 29 రాజ్యంగా స్పూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకమని, పంతాలకు, పట్టింపులకు పోకుండా పీఎం మోడీ, సీఎం రేవంత్ రెడ్డి జీవో 29ని వెంటనే ఉపసంహరించుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులం కారణంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన పెదలకు బాబా సాహెబ్ అంబేడ్కర్ రిజర్వేషన్ తిసుకొస్తే ఈ స్పూర్తిని దెబ్బతిసే విధంగా ప్రధానమంత్రి మోడి ప్రయత్నిస్తున్నారని అన్నారు. బ్యాస్ పేరుతో తక్కువ జనాబా ఉన్న కులాలకు ఎక్కువ రిజర్వేషన్ వచ్చే విధంగా చేసి పెద వర్గాల పొట్టకొట్టి అగ్రకులాలకు రిజర్వేషన్ దొచిపెడితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక అడుగు ముందుకేసి జీవో 29 తిసుకరావడం వల్ల గ్రూప్-1 పరీక్షల్లో 5,300 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారు. 563 పోస్టులకు 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వు పోస్టులు ఉంటే జీవో 29 వల్ల ఓపెన్ కేటగిరిలో క్వాలిఫై అయిన రిజర్వ్ అభ్యర్థులనూ రిజర్వ్ కేటగిరిలో చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే, ఓసీ వర్గాలు 1:65 శాతం మేర అర్హత సాధించారన్నారు. జీవో 29 రాజ్యాంగస్పూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాబట్టి తక్షణమే జీవో 29 ఉపసం హరింరుకోవాలని శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

కళాశాలలో ర్యాగింగ్ నిషేధ చట్టంపై అవగాహన

- సిద్దిపేట ఏసీపీ మధు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధ చట్టంపై గురువారం సిద్దిపేట ఏసీపీ మధు అవగాహన కల్పించారు. ఇటీవలే ఎంబీబీఎస్ ప్రథమ ఏడాది విద్యార్థులు చేరిన నేపథ్యంలో ప్రిన్సిపల్ విమల థామస్ నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ విద్యార్థులతో సీనియర్లు ఫ్రెండ్లీగా మెదలాలని సూచించారు. వైద్య విద్యార్థులు నిజమైన హీరోలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడడంతోపాటు ప్రోత్సహించడం, మద్దతుగా నిలవడం నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఉన్నతమైన భవిష్యత్తు కోసం ప్రణాళికతో కష్టపడాల న్నారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం అన్నారు. కళాశాలకు, కుటుంబానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల చదువు, క్రమశిక్షణలో ఆదర్శంగా నిలిచిం దన్నారు. ఈ స్ఫూర్తిని నిరంతరం కొనసాగిం చాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి లేదా ర్యాగింగ్ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. వైద్యవృత్తి ఎంతో గొప్పనైందని తెలిపారు. ఈ వృత్తిలోకి అడుగుపెట్టబోయేవారు ఉన్నతంగా ఆలోచించాల్సి ఉంటుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్ విద్యార్థులను ఉపేక్షించవద్దని, అధ్యాపకుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నిషేధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమరుల అంకితభావంతోనే సురక్షిత సమాజం

- రక్తధాన కార్యక్రమంలో ఎస్సై అభిలాష్

నవతెలంగాణ-కోహెడ



పోలీసు అమరవీరుల ధైర్యం, అంకితభావం, నిబద్ధత వలన సురక్షిత సమాజం నిర్మితమవుతుందని ఎస్సై అభిలాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ సహాకారంతో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై, కానిస్టేబుల్‌లు రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదాతలు ఎంతోమంది ప్రాణాలను కాపాడి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, మైనర్‌లకు వాహనాలను ఇవ్వవద్దని రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు తగు జాగ్రత్త వహించాలన్నారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాలకు పోలీస్‌శాఖ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రక్తదానం చేసిన సుమారు 20 మంది యువకులకు సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కానిస్టేబుల్‌లు గంగుల రాజు, రాజు, బాబు, తిరుపతి, పిడిశెట్టి రాజు, విద్యార్థులు, పాల్గొన్నారు

హైదరాబాద్ వరకు మాలల మహా పాదయాత్ర

- మాల మహానాడు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్

నవతెలంగాణ-చేర్యాల



జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జాతీయ మాల మహానాడు సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ దళితులను విడదీసి విచ్ఛిన్నం చేసి బీజేపీ ప్రభుత్వ కుట్రలో భాగంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చు అని రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును ఇచ్చిన దుర్దినం సందర్భంగా ఆ తీర్పుకు నిరసనగా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాదయాత్రలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర కొనసాగే ప్రతి గ్రామంలో బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్స్ ఎత్తివేసే కుట్రలో భాగంగా క్రిమిలేయర్ విధానాన్ని తీసుకొస్తూ తన ఓటు బ్యాంకు రాజకీయాల ను దళితులపై విష ప్రయోగాన్ని ప్రయోగి స్తూ దళితులను ఏ విదంగా విడదీసే కుట్రచేస్తున్నారో వివరిస్తూ దళితుల ఐక్యత, అభివృద్ధి కోసం రిజర్వేషన్స్ కాపాడుకుంటూ పెరిగిన దళితుల జనాభా దమాషా ప్రకారం 15శాతం ఉన్న ప్రస్తుతం రిజర్వేషన్ 30శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ వర్గీకరణ వద్దు రాజ్యాధికారం కోసం పోరాడాలని ఈ పాదయాత్రను నిర్వహిస్తు న్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాల సోదరులు, సోదరీమణులు లక్షలాదిగా తరలి వచ్చి ఈ పాదయాత్రను విజయవంతం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విడదీసే కుట్రను విరమించుకునేలా మన సత్తా చాటెందుకు ప్రతి ఒక్కరు తరలి రావాలని కోరారు. పాదయాత్ర ముగింపు సభ డిసెంబర్ 1 న హైదరాబాద్‌లో ఉంటుందని తెలిపారు.

మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

- నగరంలో కరపత్రాలు ఆవిష్కరణ
- రాష్ట్ర పొలిటిబ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు

నవతెలంగాణ-దుబ్బాకరూరల్,మిరుదొడ్డి



మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం అక్బర్ పేట్-భూంపల్లి మండల నగరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర పొలిటిబ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు, మండల యాదగిరి సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శులు హాజరై వారు మాట్లాడారు. దళితులను విడదీసే కుట్రలో రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలో భాగమే ఎస్సీ వర్గీకరణ అంశమని , దాన్ని తిప్పి కొట్టేందుకు దళితులంతా ఏకమై రాజ్యాధికారం వైపున అడుగులు వేయాలనే ఉద్దేశంతో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గౌరవ పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న భద్రాచలంలో మొదలై 38 రోజులు 35 నియోజకవర్గాలు, 16 జిల్లాలు వెయ్యి కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి, డిసెంబర్ 1న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే ముగింపు సమావేశంలో మాలలు అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని మాలలు, మాలల అనుబంధ కులాలు ఉద్యోగులు, విద్యార్థులు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి దళితుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి జీడిపల్లి లక్ష్మణ్ కూతురు, కుమార్, సంద సిద్ధిరాములు , జీడిపల్లి సురేష్,సురేష్, భాస్కర్, చంద్రం లింగం, ఎర్రల రాజు, రమేష్, కిషన్, మహేష్, ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన

- జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు
- 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్

నవతెలంగాణ-దుబ్బాకరూరల్



దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ జ్యోతీరావు పూలే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీల్ బాయ్స్ స్కూల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలల రక్షణ, సంరక్షణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు మాటాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో ఆక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్, బాల కార్మికుల హక్కులు, చైల్డ్ మ్యారేజ్ గురించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతిని ధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ జీరో 0 నుంచి 18 ఏండ్లు గల బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్, బాలల అబ్యూజ్, బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు .చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు యాదగిరి, రాజిరెడ్డి, భాగ్య వెన్నెల, ఉన్నారు.

హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మాజీ హోం ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజీవ్ త్రివేది రూపకల్పన చేసిన ఎస్పీవ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌కు వినతిపత్రం అందజేసినట్లు సిద్దిపేట కమిషనరేట్ హోంగార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం డీజీపీ జితేందర్ సిద్దిపేట పర్యటన సందర్భంగా హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయనను కోరినట్లు తెలిపారు. డీజీపీకి వినతిపత్రం అందజేయడంతో సహకరించిన సీపీ అనురాధ, ఐజీ చంద్రశేఖర్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీపడొద్దు

- రాయపోల్ ఎంపీవో శ్రీనివాస్

నవతెలంగాణ-రాయపోల్



పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలో ఏ మాత్రం రాజీపడోద్దని రాయపోల్ ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీలు చేపట్టి పాఠశాల పనితీరు మధ్యాహ్న భోజన పథకం అమలు విధానమును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పరిశీలించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం బోజనం, వారానికి మూడు రోజులు గుడ్డు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన సమతుల ఆహారాన్ని అందజేస్తేనే వాళ్లు పూర్తి ఆరోగ్యంతో ఉండి శారీరకంగా మానసికంగా ఎదుగుదల కనిపిస్తోందన్నారు. చదువుకోవడానికి వారికి ఎలాంటి అలసట రాకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సీఆర్పీ యాదగిరి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో హుస్నాబాద్ డివిజన్ పోలీస్ సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్ మాట్లాడుతూ సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు ఎస్సే రైటింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సే రైటింగ్ లో ముగ్గురిని జిల్లాస్థాయిలో సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ , ఎస్సై తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలను పురస్క రించుకొని సీపీ అనురాధ ఆదేశాల మేరకు డివిజన్ల వారీగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించినట్లు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై, ఎస్ఐ నుంచి పై స్థాయి అధికారి వరకు దృఢమైన శరీరంలో దృఢమైన మనస్సు అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు ముగ్గురిని, ఎస్ఐ నుంచి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి ఆరుగురు పేర్లు రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన వారికి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేయడం జరుగుతుందన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-రాయపోల్

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే పోలీస్ స్టేషన్ పనితీరు చట్టాలు సెక్షన్లు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందే బాలయ్య మరణం తీరని లోటు

- డీబీఎఫ్ జాతియ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

కామ్రేడ్ బాలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.మండలం అందె గ్రామానికి అందె భాస్కర్ తండ్రి కామ్రేడ్ అందె బాలయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కామ్రేడ్ బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల మనోభావల కోసం, హక్కుల కోసం పనిచేసిన వ్యక్తి బాలయ్య అని దళిత ఉద్యమంలో పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, బ్యాగరి వేణు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం మల్లికార్జున్‌ని సన్మానించిన యువత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మండల పరిధిలో మారుమూల గ్రామీణ ప్రాంతమైన పద్మనాభునిపల్లి నుంచి తిమ్మాపూర్ హై స్కూల్ కి ఉన్నత చదువుల కోసం కాలినడక వెళ్ళి విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన తిమ్మాపూర్ ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, పద్మనాభునిపల్లి హెచ్ఎం మల్లికార్జున్‌లను పద్మనాభునిపల్లి గ్రామ యువత గురువారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లికార్జున్‌ను గన్నెబోయిన సతీష్ గౌడ్, ముక్కపల్లి శ్రీనివాస్, కండ్లకొయ్య స్వామి చరణ్‌లు పాఠశాల ప్రాంగణంలో శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థుల పక్షాన ఇరువురు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సీఎస్ఆర్ ఫ్యామిలీ దృష్టికి రావడంతో గ్రామ యూత్ సభ్యులతో గన్నె బోయిన సతీష్ గౌడ్ కలిసి బోరు వేయడానికి అనుకూల ప్రదేశాన్ని గుర్తించారు. కార్యక్రమంలో రాజశేఖర్, కర్నాకర్, ప్రవీణ్, సాయి, నవీన్, శ్రీనివాస్, అరవింద్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో 1985లో ఏర్పాటైన పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు గురువారం సాయంత్రం ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు కళాశాలలో ఉన్న అధ్యాపకుల పనితీరు విద్యా బోధనపై విద్యార్థులు ఒక్కొక్కరిగా ఎస్సీ కార్పొరేషన్ ప్రీతం దృష్టికి తీసుకుపోయారు. అంతేకాకుండా భవనం శిథిలావస్థకు చేరుకుంది. అప్పుడు ఎమ్మెల్యే బెజ్జం సంజీవరావు ఈ కళాశాలని గజ్వేల్ ప్రాంతానికి తీసుకొచ్చే ప్రయత్నం చేసినట్టు విద్యార్థులు గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కళాశాల నిర్వహణ సమస్యలు ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని చెప్పుకొచ్చారు. కళాశాలలో నీటి సమస్య, ఇతర మౌలిక సదుపాయాలు విషయాలను ప్రీతం దృష్టికి తీసుకుపోయారు. అంతేకాకుండా అధ్యాపకుల కొరత, భోజనం వసతులు తదితర అంశాలపై విద్యార్థులు మాట్లాడారు. దీనిపై స్పందించిన ప్రీతం ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ ఉన్నారు.

ఐకేపీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి

- మూడు రోజుల్లో డబ్బులు జమ
- ఏపీఎం కృష్ణా రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన రోజు నుంచి మూడు రోజుల్లోనే ప్రభుత్వం వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని, రైతులంతా ఐకేపీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కృష్ణా రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పొతారం, అరెపల్లి, గొసాన్ పల్లి గ్రామాలతో పాటు రామేశ్వరం పల్లి, కమ్మర్ పల్లి, బల్వంతపూర్న, రేండ్ల గడ్డ, పద్మశాలి గడ్డ, హసన్ మీరపూర్, గంబీర్ పూర్, శిలాజీనగర్, వెంకటగిరి తండా గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రయివేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకుని మోసపోకుండా ప్రభుత్వం కేటాయించిందని, రైతులంతా ఐకేపీ సెంటర్లో ధాన్యం విక్రయించి



ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సీసీ అక్బర్, పర్శరాములు, నర్సింలు, భాగ్యలక్ష్మి, వీవోఏలు, ఐకేపీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలను విమర్శించడం తగదు

- బీజేపీ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం

నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్షాలను విమర్శించడం తగదని బీజేపీ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏకకాలంలోనె రెండు లక్షల రుణమాఫీ అందరికి చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అలాగే కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ కోహెడ మండలానికి 27.17 కోట్ల అభివృద్ధి పనులను చేశారన్నారు. రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేలు, ధాన్యానికి ఐదు వందల భోనస్, మహిళలకు 2 వేల ఐదువందలు, ఫెన్షన్ 6 వేలు లాంటి పథకాలను వెంటనే ప్రారంభించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా వింతంతు, వృధ్యాప్య, వికలాంగుల పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారికి కొత్త పింఛన్ మంజూరు చేయించాలన్నారు. నూతన ఇంటి నిర్మాణం చేసుకునే వారికి ఇసుక అనుమతులు ఇప్పించాలని, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, సిద్దిపేట జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే కోహెడ, బెజ్జంకి, హుస్నాబాద్ ప్రాంతాలను కరీంనగర్ జిల్లాలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో సమస్యలు ఉన్నప్పటికి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, పార్టీ నాయకులు పిల్లి నర్సయ్య, జాలిగాం రమేష్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, బండ జగన్, రామంచ రాంచంద్రారెడ్డి, కొడబత్తిని సతీష్, ఎడమల రాజు, ముంజ సాగర్, గుంటిపల్లి సుధాకర్, పొన్నాల సాగర్, చేని దుర్గేశం, కొనేటి శ్రీనివాస్, పాల్గొన్నారు.



టీచర్‌ను సన్మానించిన కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-జగదేవపూర్



మండల పరిధిలోని మాందాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలకు నూతనంగా టీజీటీ కిరణ్ కుమార్ ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చినందున కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, మునిగడప కాంప్లెక్స్ హెచ్ఎం కనకయ్య, ఉపాధ్యాయులు మద్దూరి పోచంలు సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి ఎన్నో వడిదురుకులు ఎదుర్కొని 2024 డిఎస్సీలో ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కిరణ్ కుమార్ గతంలో డప్పు కొట్టే స్థాయి నుంచి ఎలక్ట్రిషన్‌గా వర్క్ చేసి కష్టపడి చదివి మళ్ళీ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి మిగిలిన వారికి పట్టుదల ఉంటే ఎలాంటి ఉద్యోగాన్ని అయిన సాధించవచ్చని నిరూపించారన్నారు. కిరణ్ కుమార్ గజ్వేల్ మండలం రిమ్మన గూడ గ్రామానికి చెందిన వారని అన్నారు. మిగిలిన వారు కిరణ్ ను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-కోహెడ



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అప్పగించి మోసపో వద్దని సీసీ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు. గురువారం మండలంలోని బస్వాపూర్, పోరెడ్డిపల్లి, నాగసముద్రాల, ఆరెపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనె వరిధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

26న సంగారెడ్డిలో విద్యుత్ గ్రీవెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సంగారెడ్డి పట్టణంలోని డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో ఈ నెల 26న సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రఫెల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సంగారెడ్డి డీఈ ఎ.సురేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకోవాలని రావాలని పేర్కొన్నారు. 26న ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు చెప్పారు. సంగారెడ్డి డివిజన్ పరిధిలోని సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, మునిపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులు, ఇస్నాపూర్ సబ్ డివిజనల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల చెంతకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలని ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు కన్వీనర్ డాక్టర్ మురళీధర్‌గౌడ్ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ఉమ్మడి మాసాయిపేట, వెల్దుర్తి, మండలాల్లో మండల పార్టీ అధ్యక్షులతో కలిసి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. మురళీధర్ గౌడ్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల చెంతకు చేరే విధంగా కృషి చేయాలని బూత్ కమిటీ సభ్యులకు తెలిపారు. ఉమ్మడి మాసాపేట వెల్దుర్తి మండలాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ముదిరాజ్ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ నరసాపూర్ సభ్యత్వ నమోదు ఇంచార్జి సుదర్శన్ వెల్దుర్తి మండల ఇన్చార్జి బొకేష్ యాదవ్ నరసాపూర్ మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ వెల్దుర్తి మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల బూతు అధ్యక్షులు మండల కార్యదర్శి సభ్యులు మాసాయిపేట మండల అధ్యక్షులు వేణు బూత్ అధ్యక్షులు నర్సింలు బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.